

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028

కళ్లన్నీ విరాట్ పైనే



సంపుటి : 14 | సంచిక : 142 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 22-05-2026 | పేజీలు :12 | వెల :03/-


## నెరవేరిన సీఎం హామీ

ఓ పేదవాడికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని జిల్లా అధికారులు గురువారం నెరవేర్చారు. కలెక్టరేట్ వేదికగా మెప్మా ఆధ్వర్యంలో ఈ-ఆటోను కలెక్టర్ వెంకటేశ్వర్ అందజేశారు. సురేంద్రకు ఆటో తాళాలందజేస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్. నాయుడుపేటవాసికి ఈ-ఆటో అందజేత.ఓ పేదవాడికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని జిల్లా అధికారులు గురువారం నెరవేర్చారు. కలెక్టరేట్ వేదికగా మెప్మా ఆధ్వర్యంలో ఈ-ఆటోను కలెక్టర్ వెంకటేశ్వర్ అందజేశారు. ఈ ఏడాది మార్చి 30వ తేదీన నాయుడుపేటలో టిడ్కో గృహ ప్రవేశ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు.సీ4-జీ6 ప్లాట్ గృహ ప్రవేశంలో లబ్ధిదారుడు ముక్కర సురేంద్ర జీవనోపాధి కోసం సీఎం చంద్రబాబును ఈ-ఆటో కోసం అభ్యర్థించాడు.సీఎం స్పందించి కలెక్టర్‌కు ఆదేశాలిచ్చారు.




## ‘నేను చాలా మంచోడిని’

అమరావతిని ఆపేయాలి అని వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ తనకు తాను సర్టిఫికెట్ ఇచ్చుకున్నారు. ‘మా తాత రాజారెడ్డిని చంపిన వాళ్లను ఏమీ చేయనని భరోసా ఇస్తున్నా’ అంటూ వరం ప్రసాదించారు. చాన్నాళ్ల తర్వాత జగన్ గురువారం తాడేపల్లి ప్యాలెస్‌లో తాను ఎంచుకున్న, ఎదురు ప్రశ్నించకుండా చెప్పింది వినే మీడియాతో సుదీర్ఘంగా మాట్లాడారు. ‘నేను మంచోడిని. చంద్రబాబు చెడ్డోడు’ అనేలా ఉపన్యాసం చేశారు. తాత వైఎస్ రాజారెడ్డి, తండ్రి రాజశేఖర రెడ్డి, పినతండ్రి వైఎస్ వివేకా మరణాలకూ చంద్రబాబుతో ముడిపెట్టారు. “నేను మంచోడిని కాబట్టే మా తాతను చంపినవారు గుండెలపై చేయివేసుకుని నిద్రపోతున్నారు. నేను చెడ్డోడిని అయితే వాళ్లు బతికి ఉండే వాళ్లా? వారిని ఏమీ చేయనని భరోసా ఇస్తున్నాను. గంజాయివనంలాంటి రాజకీయాల్లో నేను తులసి మొక్కను.



## అసైన్డ్ ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్

దశాబ్దాలుగా అసైన్డ్ ఇంటి స్థలాలు కలిగిన పేదలకు మేలుచేసేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పదేళ్లు గడువు తీరిన ప్రతి అసైన్డ్ ఇంటి స్థలాన్నీ పట్టాదారుల పేరిటే రిజిస్ట్రేషన్ చేయాలని నిర్ణయించింది. క్రయ విక్రయాలకు అనుమతిస్తారు. దశాబ్దాలుగా అసైన్డ్ ఇంటి స్థలాలు కలిగిన పేదలకు మేలుచేసేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పదేళ్లు గడువు తీరిన ప్రతి అసైన్డ్ ఇంటి స్థలాన్నీ పట్టాదారుల పేరిటే రిజిస్ట్రేషన్ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ గురువారం మార్గదర్శకాలు విడుదల చేశారు. అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ల విషయంలో పాటించాల్సిన నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను అందులో వివరించారు.



## కాదు నరరూప రాక్షసుడివి

తాను చాలా మంచోడినని.. తన తాత రాజారెడ్డిని చంపిన వాళ్లను ఏమీ చేయనని భరోసా ఇస్తున్నానని చెప్పిన మాజీ సీఎం జగన్‌పై పులివెందుల నియోజకవర్గం వేములకు చెందిన టీడీపీ నేత పేర్ల పార్థసారథిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన తాత, తండ్రి కూడా.. ‘ఏబీఎన్-ఆంధ్రజ్యోతి’ చర్చలో పేర్ల పార్థసారథిరెడ్డి స్పష్టీకరణ.ఆయనతో పాటు రాజారెడ్డి, మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కూడా నరరూప రాక్షసులని మండిపడ్డారు. జగన్ శాంతి పలుకులు మేక తోలు కప్పుకొన్న తోడేలులా ఉన్నాయన్నారు.



## ఆర్టీసీ కార్మికులకు పెంచిన వేతనాలు

ఆర్టీసీ కార్మికులకు 2021 వేతన సవరణ ప్రకారం 11 శాతం ఫిట్‌మెంట్‌తో కలిపి జూలై 1న వేతనాలు చెల్లించాలని యాజమాన్యం నిర్ణయించింది. ఆర్టీసీ కార్మికులకు జూలై 1 నుంచి పెంచిన వేతనాలు. కార్మిక సంఘాలు తమ ముందుంచిన పలు అంశాలకు ఆమోదం తెలపడంతో పాటు మరికొన్నింటిని ఆర్టీసీ ఎండీ, ప్రభుత్వంతో చర్చించిన తర్వాత పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. కారుణ్య నియామకాల కింద బ్రెడ్ విన్నర్ స్కీంలో ప్రస్తుతం పనిచేస్తున్న వారందరిని రెగ్యులర్ చేయడానికి యాజమాన్యం అంగీకరించింది. ఉద్యోగులకు 2017 వేతన సవరణ బకాయిలను దశలవారీగా చెల్లించేందుకు ప్రభుత్వం నుంచి రుణం పొందాలని అధికారులు నిర్ణయించారు.



# ఏపీకి భారీ పారిశ్రామిక వరం

### -దుగరాజపట్నంలో మెగా షిప్ బిల్డింగ్ క్లస్టర్

ఢిల్లీ, మే 21 ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రప్రభుత్వం భారీ పారిశ్రామిక ప్రాజెక్టును ప్రకటించింది. రాష్ట్రంలో రూ.30,000 కోట్ల వ్యయంతో మెగా షిప్ బిల్డింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర నౌకాశాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ వెల్లడించారు. ఈ నెల్లోనే ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం అధికారిక ఆమోదం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. దుగరాజపట్నం వద్ద ఈ మెగా నౌకా నిర్మాణ క్లస్టర్‌ను ఏర్పాటు చేయడానికి కసరత్తు జరుగుతోంది. తిరుపతి, నెల్లూరు జిల్లాల సరిహద్దు ప్రాంతంలో విస్తరించనున్న ఈ ప్రాజెక్టు కోసం సుమారు 3,488 ఎకరాల భూమిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేటాయించనుంది.ఈ క్లస్టర్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే దేశంలోనే అతిపెద్ద నౌకా నిర్మాణ కేంద్రంగా ఏపీ నిలిచే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. నౌకల తయారీతో పాటు భారీ స్థాయిలో షిప్ రిపేర్, మెయింటెనెన్స్ సదుపాయాలు కూడా ఇందులో ఏర్పాటు కానున్నాయి.



పీలో సరికొత్త పారిశ్రామిక విప్లవం: ఈ ప్రాజెక్టుతో ఏపీలో సరికొత్త పారిశ్రామిక విప్లవం ప్రారంభమవుతుందని అంచనా వేస్తున్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా 30 వేల మందికి పైగా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంది. ముఖ్యంగా స్టీల్, మెరైన్ ఇంజనీరింగ్, విడిభాగాల తయారీ, పోర్ట్ లాజిస్టిక్స్ రంగాల్లో వందలాది అనుబంధ పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చే అవకాశముంది. అంతర్జాతీయ నౌకాయాన సంస్థలు కూడా ఈ క్లస్టర్ వైపు ఆకర్షితమయ్యే అవకాశముందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. భారీ విదేశీ పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉండటంతో ఏపీ పారిశ్రామిక రంగానికి ఇది కీలక మలుపుగా మారనుంది. సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన ‘పోర్ట్ ఆధారిత వృద్ధి’ ఆలోచనలకు ఈ ప్రాజెక్టు పెద్ద ఊతమివ్వనుంది. తీర ప్రాంతాలను కేంద్రంగా చేసుకుని పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేయాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఇది బలాన్నిస్తుంది.

# తాగునీటి నాణ్యతపై రాజీ పడొద్దు

**●అధికారులకు పవన్ కల్యాణ్ ఆదేశాలు**

అమరావతి, మే21 : తాగునీటి నాణ్యతపై రాజీపడొద్దని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ ఉన్నతాధికారులతో గురువారం సచివాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో పలు కీలక అంశాలపై డిప్యూటీ సీఎం చర్చించారు. తాగునీటి నాణ్యతపై రాజీపడొద్దని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ ఉన్నతాధికారులతో సచివాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో పలు కీలక అంశాలపై చర్చించారు. నెల రోజుల్లోగా ఫిల్టర్ బెడ్ల క్లీనింగ్ పూర్తి కావాలని సూచించారు. పనులు పూర్తయ్యేలా కలెక్టర్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. గృహ అవసరాలకూ పూర్తి స్థాయిలో శుద్ధి చేసిన నీటిని వినియోగించాలని నిర్దేశించారు.వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో కిట్లను ఏర్పాటు చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రతి పంచాయతీలో ఉన్న ఫిల్టర్ బెడ్లను నెలరోజుల్లో శుభ్రం చేయాలని ఆదేశించారు.



# యూసీఎఫ్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో రూ.1,990.83 కోట్ల విలువైన అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఆంధ్రప్రదేశ్ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఈ మేరకు నాలుగు కీలకమైన పట్టణ మౌలిక వసతుల ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని వెల్లడించారు. యూసీఎఫ్ ద్వారా ఈ ప్రాజెక్టుల కోసం కేంద్రం రూ.497.71 కోట్ల ఆర్థిక సహాయం అందించనుందని మంత్రి పేర్కొన్నారు.విశాఖపట్నం, మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్లలో ప్రాజెక్టులకు ఆమోదం లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ‘అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద నాలుగు ప్రాజెక్టులకు ఆమోదం లభించడం ఏపీకి గొప్ప గుర్తింపు.



# భూసార పరీక్షలే కీలకం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 21 :**

రాబోవు ఖరీఫ్ సీజన్లో రైతులు భూసార పరీక్షలు చేయించుకుని వాటి ఫలితాల ఆధారంగా ఎరువులు వినియోగించుకోవాలని బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. బి కోడూరు గ్రామంలో గురువారం రైతు పొలాల్లో మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షల యొక్క ఆవశ్యకత గురించి ఏవో రైతులకు అవగాహన కల్పించారు. వేసవికాలంలో ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవడమే కీలకమని, తద్వారా సిఫార్సేసిన ఎరువులను వాడాలని మట్టి నమూనా సేకరణ ప్రక్రియ గురించి రైతులకు వివరించారు. ప్రతి ఎకరాకు 8 చోట్ల మట్టిన మూణాలను వరి పంటకు 15 సెంటీమీటర్ల లోతు వరకు మిరప లాంటి వాణిజ్య పట్టాలకు అయితే 30 సెంటీమీటర్ల లోతు వరకు మట్టిని సేకరించాలని అన్నారు. పండ్ల తోటలు వంటి వాటికైతే రెండు మీటర్ల లోతు వరకు మట్టి నమూనా సేకరించి పరీక్షా కేంద్రాలకు పంపాలన్నారు. చౌడు నేలలను గుర్తించడం జిప్సంతో చౌడును తగ్గించే విధానం గురించి తెలిపారు. ఏ కోడూరు రైతు సేవ కేంద్రం నందు రైతులకు 50 శాతం రాయితీతో జీరుగ విత్తనాలను వ్యవసాయ అధికారి పవన్ కుమార్ రైతులకు పంపిణీ చేశారు. పచ్చి రొట్టె ఎరువుల వల్ల భూమికి కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. పంటలను సాగు చేసే ముందు జనుము జీలుగా పిండి పెసర సాగు చేసి తిరిగి కన్య దున్నడం వల్ల భూమిలో భూసారం పెరుగుతుందని అన్నారు. రైతులు వ్యవసాయ సిబ్బంది చెప్పే సూచనలను పాటించి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది సుహాసిని, శ్రీనివాసరెడ్డి గ్రామ రెవెన్యూ అధికారి తిరుపతయ్య రైతులు పాల్గొన్నారు.

# భోజనంలో దేవాలయ భూములు వేలం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 21 :**

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న భోజనం గ్రామంలో గురువారం దేవాలయ భూములకు సంబంధించి వేలంపాటలను నిర్వహించారు. స్థానిక ముక్తేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన 41.02 ఎకరాల భూమిని ఒక ఏడాది పాటు కౌలు వేసుకునేందుకుగాను గురువారం బహిరంగంగా వేలంపాటలను నిర్వహించారు. గత సంవత్సరం భూములను వేలంపాటలు నిర్వహిస్తే 7 లక్షల 66 వేల రూపాయలు రాగా, ఈ ఏడాది నిర్వహించిన వేలంపాటల్లో 9 లక్షల 87 వేల 500 రూపాయల ఆదాయం వచ్చింది. గత ఏడాది కంటే ఈ ఏడాది వేలంపాటల్లో 2 లక్షల ఇరవై ఒక్క వేల 500 రూపాయలు ఆదాయము లభించింది. నంద్యాల డివిజన్ తనిఖీ అధికారి బి హరిచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ బొల్లవరం మల్లేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. వేలంపాటల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై జగన్మోహన్,పోలీసు సిబ్బంది బందోబస్తు చేపట్టారు.

# యురేనియాన్ని వదులుకోం



తన అణు కార్యక్రమాన్ని పూర్తిగా వదులుకునే ప్రసక్తే లేదని ఇరాన్ మరోసారి తేల్చిచెప్పింది. ఇప్పటి వరకు శుద్ధి చేసిన యురేనియాన్ని కూడా వదిలే ప్రసక్తే లేదని పేర్కొంది. శుద్ధిచేసిన యురేనియం ఇరాన్‌లోనే ఉండాలి.టెహ్రాన్, మే 21: తన అణు కార్యక్రమాన్ని పూర్తిగా వదులుకునే ప్రసక్తే లేదని ఇరాన్ మరోసారి తేల్చిచెప్పింది. ఇప్పటి వరకు శుద్ధి చేసిన యురేనియాన్ని కూడా వదిలే ప్రసక్తే లేదని పేర్కొంది. ఈ మేరకు ఇరాన్ నూతన సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ తమ దేశ నాయకత్వానికి ఆదేశాలు జారీ చేశారు. ఇరాన్‌లోని కీలక ఉన్నతాధికారులను ఉటంకిస్తూ రాయిటర్స్ వార్తా సంస్థ కథనం ప్రచురించింది. కాగా, ఇరాన్ యురేనియాన్ని వదులుకునే ప్ర సక్తే లేదని సుప్రీం లీడర్ మొజ్తాబా తాజాగా ఆదేశించారని, ఇతర కీలక నేతలంతా దీనిపై ఏకాభిప్రాయంతో ఉన్నారని ఇరాన్ అధికార వర్గాలు పేర్కొన్నాయి.

# “ఆవో ఉర్దూ సీఖేం “(రాండి ఉర్దూ నేర్చుకున్నాం) పుస్తకం మాచేతికి వచ్చింది

**జజాకల్లాహ్ మంత్రి, జజాకల్లాహ్ ఉర్దూ అకాడమీ చైర్మన్**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

ఎ.పి ఉర్దూ అకాడమీ తరపున అల్–హుదా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన దీనీ మరియు ఉర్దూ సమ్మర్ క్లాసుల్లో శిక్షణ పొందుతున్న మొత్తం 40 మంది విద్యార్థులకు “ఆవో ఉర్దూ సీఖేం “ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు.. బాధ్యులు హజరత్ అబ్దుల్ గఫూర్ ఖాస్మీ పర్యవేక్షణలో జరుగుతున్న ఈ సమ్మర్ క్లాసుల్లో ప్రత్యేక అతిథిగా పాల్గొని ముస్లిం మైనారిటీ అఫ్జల్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు సి. అబ్దుల్ సత్తార్ గారి చేతుల మీదుగా ‘ఆవో ఉర్దూ సీఖేం ‘ పుస్తకాల ఉచిత పంపిణీ జరిగింది.. ఈ సందర్భంగా అబ్దుల్ సత్తార్ తన ప్రసంగంలో మన ఉర్దూ వారి అదృష్టం ఏమిటంటే ఉర్దూ ప్రేమికుడు, కార్యశీల నాయకుడు అయిన గౌరవనీయులైన ఫారూఖ్ షిబ్లీ వంటి బహుముఖ ప్రజ్ఞాశాలి ఉర్దూ అకాడమీ చైర్మన్ పదవిలో ఉన్నారు.. ఎవరితో ఎలాంటి పని తీసుకోవాలో వారికి బాగా తెలుసు... ఉర్దూ అకాడమీ చరిత్రలో మొట్టమొదటిసారిగా లిటరరీ కమిటీ ఏర్పడటం శుభపరిణామం.. లిటరరీ కమిటీలో ఉన్న మొత్తం 7 మంది పెద్దలు చాలా కాలం నుండి పాఠ్య పుస్తకాలను రూపొందించడంలో నిమగ్నమై ఉన్నారు.. ‘ఆవో ఉర్దూ సీఖేం ‘ పుస్తకం చాలా సులభమైన పద్ధతిలో, రంగులతో మరియు మంచి కాగితంతో తయారు చేయడం పిల్లలను పుస్తకం వైపు



ఆకర్షిస్తుందని అన్నారు... ఉర్దూ నేర్చుకోవడానికి ప్రణాళికాబద్ధంగా ఈ పుస్తకాన్ని రూపొందించిన లిటరరీ కమిటీ సభ్యులు ప్రశంసనీయులు.. ఈ సందర్భంగా హుదా ట్రస్ట్ అధ్యక్షులు అబ్దుల్ గఫూర్ ఖాస్మీ ఈ పుస్తకాలను ఉచితంగా అందించినందుకు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అల్–హాజ్ ఎన్.ఎం.డి. ఫారూఖ్ కి మరియు ఉర్దూ అకాడమీ చైర్మన్ అల్–హాజ్ ఫారూఖ్ షిబ్లీ కి కృతజ్ఞతలు తెలిపారు..

# ఎల్వీ మీటర్ బాక్స్ పెరికారు, పడేశారు, వెళ్లిపోయారు






**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలోని స్థానిక బదర్ మసీదు ట్రాన్స్ఫారం వద్ద ఉన్న ఎల్ వి మీటర్ బాక్స్ ను విద్యుత్ శాఖ సిబ్బంది పెరికేసి, మట్టిలో పారేసి, వెళ్లిపోయారు. విద్యుత్ శాఖ సిబ్బంది ప్రభుత్వ సొమ్ము మట్టిపాలు చేయడంతో వార్డు ప్రజలు చూసి ముక్కున వేలు వేసుకుంటున్నారు. ట్రాన్స్ఫారం వద్ద ఎల్ వి మీటర్ బాక్సులు విద్యుత్ శాఖ సిబ్బంది కార్యాలయంలో జమ చేయాలి కానీ దీనికి భిన్నముగా విద్యుత్ శాఖ సిబ్బంది తీసిన ఎల్.వి బాక్సులను ట్రాన్స్ఫారంల వద్దనే పడేసి పోతున్నారని ప్రజలు వాపోతున్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది పట్టణంలో ఎక్కడ చూసినా ఇదే నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని పలువురు వాపోతున్నారు. పర్యవేక్షించవలసిన అధికారులు పర్యవేక్షణ లోపంతోనే విద్యుత్ శాఖ సిబ్బంది ఇష్టానుసారముగా వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శించుకుంటున్నారు.

ఎల్.వి బాక్సులు ట్రాన్స్ఫారం వద్ద మట్టిలో పడేసి 15 రోజులు అవుతున్న విషయం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి రమేష్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్ళగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి రమేష్ కుమార్ లాజిక్ గా ఎల్.వి బాక్స్ మార్చిన తర్వాత సుమారు 20 రోజుల తర్వాత కార్యాలయములో జమ చేయాలని లాజిక్ గా మాట్లాడుతున్నారు. అదాని టీంకు నోటీసులు జారీ చేస్తాం.. విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి రమేష్ కుమార్. చాంద్ బాడాలో ట్రాన్స్ఫారం వద్ద పడేసిన ఎల్.వి బాక్సుల విషయంలో అదాని టీంకు నోటీసులు జారీ చేస్తామని విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి రమేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్ల వద్ద బిగించిన ఎల్ వి బాక్సులు కార్యాలయంలో జమ చేయాలని ఇటువంటి విషయాలు మళ్ళీ పునరావతం కాకుండా తగిన చర్యలతో పాటు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.

# వరుణుడి జాడ లేక మండల రైతులు సతమతం





**హోళగుంద పల్లె వెలుగు మే 21**



మండల వ్యాప్తంగా వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే దుక్కులు దున్ని, విత్తనాలు సిద్ధం చేసుకున్న రైతులు వాన కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ఎండలు అధికంగా ఉండటంతో పొలాల్లో తేమ పూర్తిగా తగ్గిపోయింది. వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగు పనులు ముందుకు సాగడం లేదు. కొన్ని ప్రాంతాల్లో వేసిన విత్తనాలు మొలకెత్తకపోవడంతో రైతులు నష్టపోతున్నారు. బోర్లలో నీటి మట్టం పడిపోవడంతో పంటలకు నీరు అందించడం కూడా కష్టంగా మారింది. పత్తి తదితర పంటల



సాగు ఆలస్యమవుతుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. త్వరగా వర్షాలు కురిసి సాగు పనులు ప్రారంభం కావాలని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# నేత్రదానం చేసి ఆదర్శంగా నిలిచిన స్వర్గీయ నల్లగట్ల శ్రీరాములు







**రెడ్ క్రాస్ అధ్వర్యంలో 25వ నేత్ర దాన సేకరణ.**


**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల పట్టణంలోని స్టేట్ బ్యాంకు కాలనీలో నివసిస్తున్న నల్లగట్ల శ్రీరాములు ఈరోజు మరణించడంతో వారి కుటుంబ సభ్యులలో ఒకరైన వారి కుమారుడు కాంట్రాక్టర్ నల్లగట్ల విజయకుమార్ స్పందించి వారి తండ్రి చివరి కోరిక మేరకు నేత్రదానం చేయాలని సంకల్పించడంతో, ఈ విషయాన్ని జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆర్గాన్ డొనేషన్ కో ఆర్డినేటర్ ఖండే ఆనంద్ గురూజీకి, రెడ్ క్రాస్ మాజీ వైస్ చైర్మన్ రెంటాల మారుతి కుమార్ కు తెలియజేయడంతో వారు వెంటనే స్పందించి రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్లకు సమాచారం అందించగా వారు కర్నూలు నుండి టెక్నీషియన్స్ పిలిపించి అతని రెండు నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా ఖండే ఆనంద్ గురూజీ మాట్లాడుతూ నేను రెడ్ క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్గా ఎన్నికైన తర్వాత ఒక సంవత్సర కాలంలోనే శ్రీరాములుతో కలిపి 25 మందితో నేత్రాలను సేకరించి రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి ఆధ్వర్యంలో ఎల్ వి ప్రసాద్ హాస్పిటల్ కు పంపడం జరిగిందన్నారు. అలాగే ప్రతి ఒక్కరు కూడా మరణించిన తర్వాత మట్టిలో కలిసిపోయే దానికంటే కాలి బూడిద అయ్యేదానికంటే ఇద్దరికీ చూపులు ప్రసాదించిన వారవుతారు. కాబట్టి ప్రతి ఒక్కరు కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని వారు వారి కుటుంబ సభ్యులకు చివరి కోరికగా నేత్రాలను సమర్పించమని తెలియజేయవలసిందిగా కోరారు. అలాగే మన భారత దేశంలో సంవత్సరానికి సుమారు 50 వేల మందికి పైగా నేత్రాలు కోల్పోయి అంధకారంలో జీవిస్తున్నారని, అటువంటి వారికి నేత్రదానం చేసి ఈ సువిశాల ప్రపంచాన్ని చూసే విధంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. నేత్రదానం చేయదలచిన వారు వయసుతో సంబంధం లేకుండా, శుక్లమ ఆపరేషన్ చేయించుకున్న కూడా మరణించిన తర్వాత నేత్రాలను దానం చేయగలరని అలాగే మరణించిన తర్వాత శరీర దానం చేయుటకు కూడా ఇప్పటికీ నలుగురు వ్యక్తులు వారు కుటుంబ సభ్యులకు తెలియజేసి మాకు లిఖితపూర్వకంగా కూడా అందజేశారన్నారు. ఇలా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నల్లగట్ల శ్రీరాములు కుమారుడు విజయ్ కుమార్ మాట్లాడుతూ వారి తండ్రి మరణించిన తర్వాత నేత్రాలను దానం చేయమని నాకు జీవించి ఉన్నప్పుడే చెప్పడంతో వారి చివరి కోరికను తీర్చాలని ఉద్దేశంతో నేను మా కుటుంబ సభ్యులతో చర్చించి మా తండ్రి నేత్రాలను ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ టెక్నీషియన్స్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# వెలగని వీధి దీపాలు –చీకటి మయంగా వీధులు







**పగలే వెలుగుతున్న దీపాలు..**

**వందలాది విద్యుత్ యూనిట్ల వృధా..**

**మురుగుతో నిండిన డ్రైనేజీలు.**

**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలో వీధి దీపాల సమస్య వెంటాడుతుంది. ఎవరు పట్టించుకోవడంతో ఎవరికి వారే.. యమునా తీరే అనే విదంగా వ్యవస్థ తయారైంది. అధికారుల పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యం కారణంగా నిరంతరం వీధి దీపాలు వెలుగుతూ వారి నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతున్నాయి. దీంతో విలువైన విద్యుత్ వృధా అవుతుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో వందలాది విద్యుత్ యూనిట్లు వృధా అవుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నిరంతరం విద్యుత్ అందించడానికి వేల కోట్లు వెచ్చిస్తున్న విద్యుత్ ను ఆదా చేయాల్సిన సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.వీది దీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శిస్తున్నారు. ప్రజా ప్రతినిధుల కాలం ముగియడంతో గ్రామ పంచాయతీల పాలనను స్పెషల్ ఆఫీసర్స్ కార్యదర్శుల ద్వారా ప్రభుత్వం నడిపిస్తుంది. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనతో పాటు పారిశుద్ధ్యం పనులు ఎక్కడికక్కడే నిలిచిపోతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రాత్రిళ్ళు వీధి దీపాలు వెలగక పోవడంతో గ్రామస్తులు,భయాందోళనకు గురవుతున్నారు. వీధులు చీకటిమయంగా తయారు కావడంతో పిల్లలు, పెద్దలు, మహిళలు బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు. కొన్ని నెలలుగా వీధి దీపాలు వెలగడం లేదని పంచాయతీ అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు పేర్కొంటున్నారు.రాత్రి సమయంలో చీకటిగా ఉండటంతో బయటికి రావాలంటే భయమేస్తుందని మహిళలు, వృద్ధులు తెలుపుతున్నారు. గాజులపల్లెలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. అధికారులు స్పందించడంలేదనే ఆరో పణలు ఇక్కడ నిత్యం వినిపిస్తూ ఉంటాయి.వీధుల్లో డ్రై నేజీల నుంచి దుర్గంధం వ్యాపిస్తున్నా పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. దీంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడ చూసినా మురికి కూపాలే దర్శనమిస్తున్నాయి. దీనికి తోడు పైపులైన్లు లీక్ అవడంతో తాగునీరు కలుషితం అవుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని సమస్యల మధ్య గ్రామ ప్రజలు అవస్తలు పడుతుంటే అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేలకు వేలు జీతాలు తీసుకుంటూ ప్రజా సమస్యలు పరిష్కరించలేని అధికారులు ఉన్న లేకున్నా ఒకటే అని విమర్శిస్తున్న పరిస్థితి నెలకొంది.ఇకనైనా అధికారులు స్పందించి గ్రామంలో పారిశుధ్యం, వీధి దీపాల మెరుగునకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆలయ భూముల వేలంపాటలో పెరిగిన దేవుళ్ళ ఆదాయం



**దొర్నిపాడు మే 21 పల్లె వెలుగు న్యూస్**

దొర్నిపాడు మండలంలోని కిష్టిపాడు గ్రామంలో వెలసిన శ్రీ నాగేశ్వర స్వామి,చెన్నకేశవ స్వామి, దేవస్థానములకు చెందిన భూములను గురువారం కార్యనిర్వాణా అధికారిబాల చెంచన్నఆధ్వర్యంలోబహిరంగ కౌలువేలం పాటలు నిర్వహించారు ఈ వేలం పాటల్లో గత సంవత్సరం కంటే ప్రస్తుత సంవత్సరం దేవుళ్ళ ఆదాయము 62,000 వచ్చినట్లు ఆయన తెలిపారు,ఆయన మాట్లాడుతూ నాగేశ్వరస్వామి దేవస్థానమునకు 25ఎకరాల 62 సెంట్ల భూమి అదే విధంగా చెన్నకేశవ స్వామి దేవస్థానమునకు 20ఎకరాల 46 సెంట్ల భూములు కలవన్నారు మొత్తం52 ఎకరాలకుగాను గత సంవత్సరం 9,29,000 రాగా ప్రస్తుతం 9,91,000 రావడంతో 62,000 ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ సిబ్బంది రైతులు వెంకట్రామి రెడ్డి రామచంద్రారెడ్డి, శివరామిరెడ్డి ప్రసాద్ రెడ్డి ,శంకర్ రెడ్డి,ధర్మకర్తల మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గోవిందిన్నే లోరైతు శిక్షణా కార్యక్రమం

**దొర్నిపాడు మే 21 పల్లె వెలుగు న్యూస్**



దొర్నిపాడు మండలం లోని.గోవిందిన్నె గ్రామంలో మండల వ్యవసాయ అధికారిని శ్రీమతి ప్రమీల అధ్యక్షతన రైతు శిక్షణా కార్యక్రమం జిల్లా వనరుల కేంద్రం వారు గురువారం నిర్వహించినట్లు ఆమె తెలిపారు, ఆమె మాట్లాడుతూ రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య ప్రాముఖ్యత, ఇంకా పొందని వారు త్వరగా రిజిస్టర్ చేసుకోవాలని , అలాగే రైతులు తమ ఫోన్లలోను ఇన్స్టాల్ చేసుకుని , రైతు ఆధార్ తో రిజిస్టర్ అవ్వాలని తెలిపారు అనంతరం జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారులుహేమసుందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు భూసార పరీక్ష చేయించుకోవాలని , భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వేయాలని అధిక మోతాదు లో వేసినట్లయితే పంట దాన్ని గ్రహించక భూమి నిస్సత్తువగా మారుతుందని తెలిపారు.జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయఅధికారివెంకటేశ్వర రెడ్డిఖరీఫ్ సన్నద్ధత గురించి, విత్తనం కొనుగోలు చేసే సమయం లో రశీదు ఖచ్చితంగా పొందాలని, విత్తుకునే సమయం లో విత్తన శుద్ధి తప్పక చేయాలి అని అలాగే పంటలకు సిఫార్సు చేసిన మోతాదు లో మాత్రం ఎరువులు , పురుగు మందులు వాడాలని అధిక మోతాదు లో వాడకూడదని తెలిపారు. జిల్లాకేంద్రం సహాయ సంచాలకులు శ్రీ చెన్నయ్య ్రావీణూ కిట్ వేసుకుని దాన్ని మొలచిన 45 రోజుల తర్వాత భూమిలో కలియ దున్నుట వలన భూమిలో జీవ కార్బన్ శాతం పెరుగుతుందని తద్వారా ఎరువుల మోతాదు వాడకం తగ్గించుకోవచ్చుని, అలాగే నానో యూరియా ,నానో ణూ్రా వాడకం పెంచాలని తెలిపారు.చౌడు భూములను ఏ విధంగా తిరిగి సాగులోకి తెచ్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# ఎండల వేడిమి పటల్లప్రజలు జాగ్రత్తలు పాటించండి

**ఎంపీడీవో సావిత్రి**

**దొర్నిపాడు మే 21 పల్లె వెలుగు న్యూస్**



దొర్నిపాడు మండలంలోని ప్రజలు రోజురోజుకు పెరుగుతున్న ఎండల వేడిమి తీవ్రతలపట్లజాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో సావిత్రి అన్నారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూకలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ముఖ్యమైన పనులు ఉంటే తప్ప ప్రజలు ఎవరు కూడా బయట ఎండల్లో తిరగరాదన్నారు ,ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు ,చిన్నపిల్లలు జాగ్రత్తలుతీసుకోవాలని కోరారు తలకుఏదైనా నూలు వస్త్రం కప్పుకోవడం తగినంత నీరు తాగడం వంటి జాగ్రత్తలు పాటించాలన్నారు, ఉపాధి పనులకు వెళ్లే కూలీలు ఉదయం వేళలోనే పనులకు వెళ్లి ఎండలు అధికం కాకముందే పనులను పూర్తి చేసుకోవాలన్నారు, దాహం ఎక్కువగా ఉందని స్పీడ్ గనీరు తాగడం వలన కూడా గుండె సమస్యలు వస్తాయిఅన్నారు, అస్వస్థకు గురి కాకుండా కొబ్బరినీళ్లు,మజ్జిగ వంటివి తీసుకోవాలన్నారు,ఈ కార్యక్రమంలో కార్యాల సిబ్బంది పాల్గొన్నారు

## ట్రాఫిక్ పోలీసులకు చల్లటి మజ్జిగ, గ్లూకోజ్ పంపిణీ: సీఐ మన్సురుద్దీన్ చొరవ

ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో కర్నూలులో నెల రోజులుగా కొనసాగుతున్న సేవలు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కత్తిలాంటి ఎండల్లోనూ రోడ్లపై నిలబడి విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్య సంరక్షణ కోసం కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు, ఎస్డీపీఓ పర్యవేక్షణలో.. సీఐ మన్సురుద్దీన్ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా నగరంలోని అన్ని పాయింట్ల వద్ద ట్రాఫిక్ సిబ్బందికి నిరంతరాయంగా చల్లటి మజ్జిగ, గ్లూకోజ్ నీటిని పంపిణీ చేస్తున్నారు. గురువారం నగరంలోని పలు ప్రధాన కూడళ్లలో విధుల్లో ఉన్న సిబ్బందికి సీఐ మన్సురుద్దీన్ స్వయంగా వెళ్లి చల్లటి మజ్జిగ, గ్లూకోజ్ నీటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కండువా కప్పే ఎండలను సైతం లెక్కచేయకుండా ప్రజల భద్రత కోసం, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం శ్రమిస్తున్న సిబ్బంది వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకే ఎస్పీ సూచనల మేరకు ప్రతిరోజూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిబ్బంది ఆరోగ్యం తమకు అత్యంత ప్రాధాన్యమని ఆయన పేర్కొన్నారు. మండుటెండల్లో తమకు ఉపశమనం కలిగిస్తూ, నిరంతరం అండగా నిలుస్తున్న ఎస్పీ , క్షేత్రస్థాయిలో ప్రతిరోజూ పర్యవేక్షిస్తూ తమను ఉత్సాహపరుస్తున్న సీఐ మన్సురుద్దీన్ వారికి ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వడగాల్పుల పట్ల ప్రజలు అప్రమత్తం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 21:**



వడగాల్పుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బండి ఆత్మకూరు మండల తహసిల్దార్ పద్మావతమ్మ విజ్ఞప్తి చేశారు. జిల్లాలో రానున్న వారం రోజులపాటు తీవ్రవాడగాల్పులు నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా సూచించారని పేర్కొన్నారు. ఉదయం 9 గంటలు దాటితే ప్రజలు ఎవరూ బయట తిరగరాదని, సాయంత్రం ఐదు గంటల తర్వాత మాత్రమే తమ పనులను చూసుకోవాలని పేర్కొన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. డీహైడ్రేషన్కు గురికాకుండా తాగునీరు, మజ్జిగ,నిమ్మరసం, ఓఆర్ఎస్ వంటి ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని అన్నారు. ఎండలో బయటకు వెళ్ళేటప్పుడు కాళ్లకు చెప్పులు, గొడుగు,టోపీ,పలుచటి దుస్తులను వినియోగించి ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తాసిల్దార్ విజ్ఞప్తి చేశారు.( కడమలకాల్వ లో గ్రామసభ బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాల్వ గ్రామంలో తాసిల్దార్ పద్మావతమ్మ ఆధ్వర్యంలో గురువారం గ్రామసభను నిర్వహించారు. వన్ మంత్, వన్ విలేజ్,ఫోర్ విజిట్ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామసభను నిర్వహించారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తులను పరిశీలించి వాటికి పరిష్కారం మార్గాలు చూపుతామని తాసిల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో ఈనెల 23న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

"వన్ మంత్ ఫోర్ విజిట్"లో భాగంగా ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**




"వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ఈనెల 23వ తేదీ ఆళ్లగడ్డ నియోజకవర్గంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియతో కలిసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు హాజరై ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతారని కలెక్టర్ వివరించారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# వార్డు విభజన అస్తవ్యస్తంగా రూపొందించిన అధికారులు పునఃపరిశీలించాలని డిమాండ్ చేసిన ఎమ్మెల్సీ ఇసాక్ బాషా







**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నంద్యాల మున్సిపాలిటీలో ఉన్న 42 వార్డులను పునర్విభజన చేస్తూ 52 వార్డులుగా మున్సిపల్ కమిషనర్ శేషన్న మరియు అధికారులు రూపొందించారు. అయితే ఈ పునర్విభజన చేసిన వార్డుల వివరాలను ప్రజల సలహాలు, సూచనల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల నోటీస్ బోర్డుల్లో 18వ తేదీన ప్రచురించాల్సి ఉండగా, నిబంధనలు పాటించకుండా మున్సిపల్ కార్యాలయంలో 20 వ తేదీన నోటీస్ బోర్డులో ఉంచారని ఎమ్మెల్సీ ఇసాక్ బాషా విమర్శించారు. ప్రచురించిన మున్సిపల్ వార్డుల పునర్విభజన వివరాలు అస్తవ్యస్తంగా ఉండటంతో పాటు నిబంధనలకు అనుగుణంగా లేవని, వాటిని పునఃపరిశీలించి ప్రజల సౌకర్యార్థం తిరిగి రూపొందించాలని ఎమ్మెల్సీ ఇసాక్ బాషా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వైసిపి నేతలు, కార్యకర్తలు డీ ఆర్ వో రామునాయక్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం సెక్రటరీ రత్నబాబు చౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి,జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి అమృతరాజ్, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు కారు రవికుమార్, వైసీపీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టివి రమణ, వైసీపీ జిల్లా సెక్రెటరీ దేవనగర్ బాషా, మాజీ కౌన్సిలర్స్ కన్నమ్మ, శాదిక్ భాష, ఆరీఫ్ నాయక్, కలాం బాష, సుబ్బరాయుడు, మేసా చంద్రశేఖర్, జాకీర్ హుస్సేన్, చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, వైసిపి నాయకులు సాయిరాం రెడ్డి, జలీల్, పార్ధుడు,దండే సుధాకర్, భాస్కర్ రెడ్డి,రమేష్,కాల్వ నాగరాజు పాల్గొన్నారు.

# వెడ్డింగ్ కార్డ్స్, పెళ్లి పత్రికల పేరు ఫైల్స్ పంపి సైబర్ మోసాలు చేస్తారు జాగ్రత్త

తెలియని లింకులపై క్లిక్ చేయవద్దు.

తెలియని వ్యక్తులు పంపిన ఫైల్స్ ను ఎట్టి పరిస్థితుల్లోనూ డౌన్‌లోడ్ చేయవద్దు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్.

**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్ .**



ఇటీవల కాలంలో సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నా రని, ముఖ్యంగా "పెళ్లి పత్రిక", "శుభలేఖ", పేర్లతో మొబైల్ ఫోన్లకు ఫైల్స్ పంపిస్తూ బ్యాంకు ఖాతాల నుండి డబ్బులు దోచుకుం టున్నారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ గురువారం తెలిపారు. సాధా రణం గా వాట్సాప్, టెలిగ్రామ్, ఎస్ఎం ఎస్ లేదా సోషల్ మీడియా ద్వారా "మా పెళ్లి పత్రిక చూడండి", "×అజఒఫ్అశీఅ ూజూవఅ చేయండి వంటి పేర్లతో లింకులు లేదా ఫైల్స్ పం పుతున్నా రని తెలిపారు. ఈ ూ్రాఖ ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేసి మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేసిన వెంటనే సైబర్ నేరగాళ్లు ఫోన్‌పై నియంత్రణ సాధించి, వ్యక్తి గత సమాచారం, బ్యాంకు వివరాలు, వివరాలు సేక రించి ఖాతాల్లోని నగదును కాజేస్తు న్నారని హెచ్చరించా రు. ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు. తెలియని లింకులపై క్లిక్ చేయవ ద్దు. తెలియని వ్యక్తులు పంపిన ూ్రాఖ ఫైల్స్ ఎట్టి పరిస్థితుల్లోనూ డౌన్‌లోడ్ చేయ వద్దు."ఖజూని" తో ముగిసే ఫైల్స్‌ను మొబై ల్‌లో ఇన్ స్టాల్ చేయకుండా ఉండాలి. గూగు ల్ ప్లే స్టోర్ లేదా అధికారిక యాప్ స్టోర్ల ద్వారా మాత్రమే యాప్‌లను డౌన్ లోడ్ చేయాలి. తెలియని లింకులపై క్లిక్ చేయవద్దు. బ్యాంకు వివరాలు ఎవరితో నూ పంచుకోవ ద్దు .ఫోన్‌లో అను మానాస్పద యాప్‌లు కనిపిస్తే వెంటనే తొలగించాలి.మొబైల్‌లో యాంటీ వైరస్ మరియు సెక్యూరిటీ అప్డే ట్స్ తప్పనిసరిగా ఉంచాలి.ఎవరైనా మో సానికి గురి అయితే వెంటనే 1930 సైబ ర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలి లేదా సమీ ప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలి. అలాగే ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని సూచిం చారు.ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరా లను అరికట్టగలమని, అను మా నాస్పద మెసేజ్‌లు, ఫైల్స్ వచ్చిన ప్పుడు వెంటనే జాగ్రత్త పడాలని కర్నూ లు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రజలకు సూ చించారు.

# ముఖ్య కార్యకర్తలతో, నాయకులతో సమావేశం నిర్వహించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఈరోజు నంద్యాలలోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి ఫరూక్ నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిస్థితులు, అభివృద్ధి పనులు మరియు ప్రజల సమస్యలపై కార్యకర్తలతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చొరవ తీసుకోవాలని మంత్రి ఫరూక్ సూచించారు. నంద్యాల నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో జాప్యం లేకుండా చూడాలని అధికారులతో సమన్వయం చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వారి సమస్యలను పరిష్కరించడంలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని మంత్రి ఫరూక్ భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మరింత ఉత్సాహంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి కీలక నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజిబుల్ క్లీన్‌లినెస్ లక్ష్యంగా నాలుగు వారాల ప్రత్యేక కార్యాచరణ





**ఆరు మున్సిపాలిటీల్లో పరిశుభ్రత పనులు వేగవంతం చేయాలి.**

**డ్రైన్లు, గార్బేజ్ పాయింట్లు, పబ్లిక్ టాయిలెట్లపై ప్రత్యేక దృష్టి.**

**బల్క్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ఆన్-సైట్ కంపోస్టింగ్ అమలుకు చర్యలు.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల జిల్లాలోని నంద్యాల, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, నందికొట్కూరు, డోన్, బేతంచర్ల మున్సిపాలిటీల పరిధిలో పరిశుభ్రతను మరింత మెరుగుపర్చేందుకు నాలుగు వారాల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయం నుంచి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ "విజిబుల్ క్లీన్‌లినెస్" కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, అన్ని మున్సిపల్ పట్టణాల్లో వచ్చే నాలుగు వారాల్లో "విజిబుల్ క్లీన్‌లినెస్" లక్ష్యాన్ని సాధించే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మొదటి వారంలో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మార్కెట్ ప్రాంతాలు, వాణిజ్య సముదాయాలు వంటి ప్రజా రద్దీ ప్రదేశాల్లో పాన్, గుట్కా ఉమ్మివేతల వల్ల ఏర్పడిన ఎరుపు మచ్చలు, బహిరంగ మూత్రవిసర్జన ప్రాంతాల్లో కనిపించే పసుపు మచ్చలను గుర్తించి పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని తెలిపారు. రోడ్లను పూర్తిగా శుభ్రం చేయడంతో పాటు డివైడర్లు, కర్బ్‌లైన్లు, ఫుట్‌పాత్‌లకు పెయింటింగ్ చేపట్టాలని, స్పీడ్ బ్రేకర్లను మరమ్మతులు చేసి తెల్లటి గుర్తులు వేయాలని ఆదేశించారు. రహదారుల ఇరువైపులా సైడ్ మార్కింగ్ పనులు కూడా పూర్తి చేయాలని పేర్కొన్నారు. రెండవ వారంలో అన్ని రకాల డ్రైనేజీ కాలువలను పూర్తిగా శుభ్రపరిచి, మురుగునీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. డ్రెయిన్ల శుభ్రతపై ప్రత్యేక మానిటరింగ్ నిర్వహించాలని తెలిపారు. మూడవ వారంలో వాణిజ్య సముదాయాలు, హోటళ్లు, మార్కెట్లు, రైతు బజార్లలో ఎక్కువ మొత్తంలో చెత్త ఉత్పత్తి చేసే బల్క్ వేస్ట్ జనరేటర్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. వ్యాపారులు రోడ్లపై చెత్త వేయకుండా ప్రత్యేక చెత్త సేకరణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఆన్–సైట్ కంపోస్టింగ్, బయోడైజెస్టర్ ప్లాంట్ల వినియోగంపై కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌కు అడ్వైజరీ నోట్లు జారీ చేయాలని పేర్కొన్నారు. నాల్గవ వారంలో అన్ని పబ్లిక్ టాయిలెట్లను పరిశుభ్రంగా తీర్చిదిద్దడంతో పాటు, పాత చెత్త నిల్వ కేంద్రాలు, గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లు, ఖాళీ స్థలాలను పూర్తిగా శుభ్రపరచాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాల్లో చెత్త పేరుకుపోకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నాలుగు వారాల కార్యక్రమంలో చేపట్టిన పనులన్నింటినీ సమగ్రంగా క్రోడీకరించి నివేదిక రూపంలో ప్రభుత్వానికి సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలు, అధికారిక కార్యక్రమాల సమయంలో జిల్లాలో చేపట్టిన పరిశుభ్రత చర్యలు ప్రతిష్ఠాత్మకంగా కనిపించేలా ఉండాలని అన్నారు. పరిశుభ్రత కార్యక్రమాలను పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలు, జడ్జీలు రానున్న నేపథ్యంలో అన్ని మున్సిపాలిటీలు ముందస్తుగా సిద్ధంగా ఉండాలని, ప్రతి ప్రాంతంలో పరిశుభ్రత స్పష్టంగా కనిపించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# అటవీ, రెవెన్యూ భూముల రికార్డులు స్పష్టంగా నవీకరించాలి -కలెక్టర్ జి.రాజకుమారి

**రిజర్వ్ ఫారెస్ట్ భూములను ఇతర వినియోగాలకు మార్చొద్దు -అధికారులకు ఆదేశాలు. - రీ-సర్వేలో అటవీరెవెన్యూ శాఖల సమన్వయం కీలకం : జిల్లా కలెక్టర్.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



అటవీ భూములు మరియు రెవెన్యూ భూములకు సంబంధించి రికార్డుల నవీకరణ, రీ–సర్వే ప్రక్రియలను పూర్తి స్పష్టతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అటవీ, రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ నుండి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అటవీ మరియు రెవెన్యూ డివిజనల్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అటవీ భూముల వివరాల సేకరణకు ప్రత్యేక ప్రొఫార్మాలు రూపొందించినట్లు తెలిపారు. అటవీ మరియు రెవెన్యూ భూములకు సంబంధించిన అన్ని వివరాలను సూచించిన ప్రొఫార్మా–1 ప్రకారం పూర్తిస్థాయిలో నమోదు చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఫారెస్ట్ తరహా భూములకు సంబంధించి రెండు వేర్వేరు ప్రొఫార్మాల్లో, అలాగే సి.ఏ. ల్యాండ్స్ ( సి ఏ ల్యాండ్) కు సంబంధించిన వివరాలను మూడో ప్రొఫార్మాలో పొందుపరిచి, పూర్తి సమాచారం తో సమగ్ర నివేదికలు అందించాలని సూచించారు. ఏ భూమి అటవీ భూమి (ఫారెస్ట్ ల్యాండ్), ఏది రెవెన్యూ భూమి అనే అంశాన్ని రికార్డుల ఆధారంగా ఖచ్చితంగా నిర్ధారించాలని సూచించారు. ఫారెస్ట్ శాఖ ద్వారా రిజర్వ్ ఫారెస్ట్‌గా నోటిఫై చేయబడిన భూములు లేదా ఆర్.ఎస్.ఆర్ (ఆర్ ఎస్ ఆర్) రికార్డుల్లో ఫారెస్ట్‌గా నమోదైన ప్రాంతాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర వినియోగాలకు మార్చరాదని స్పష్టం చేశారు. అటవీ భూములను అటవీ ప్రాంతాలుగానే పరిరక్షించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. భూములపై వ్యక్తులకు పట్టాలు ఉన్నప్పటికీ, రెవెన్యూ రికార్డుల్లో ముందుగా సంబంధిత భూములను "ఫారెస్ట్"గా అప్‌డేట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం చట్టపరమైన మరియు పరిపాలనా పరమైన అంశాలను పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టవచ్చని తెలిపారు. జిల్లాలో 200కు పైగా గ్రామాల్లో రీ–సర్వే వేగంగా కొనసాగుతోందని, ఫారెస్ట్ బౌండరీల నిర్ణయంలో వివాదాలు తలెత్తకుండా ఆర్డీవోలు, తహశీల్దార్లు, సర్వేయర్లతో పాటు అటవీశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బౌండరీ ఫిక్సేషన్ సమయంలో ఫారెస్ట్ శాఖకు తప్పనిసరిగా ముందస్తు సమాచారం ఇవ్వాలని, సంబంధిత సర్వేయర్లు మరియు అధికారులకు లిఖితపూర్వక కమ్యూనికేషన్ పంపాలని ఆదేశించారు. రీ–సర్వే షెడ్యూల్‌ను ఫేజ్‌వైజ్‌గా డీఎఫ్‌ఓలకు వెంటనే పంపించాలని, గ్రామ సభలు లేదా ఫీల్డ్ సందర్శనలకు కనీసం వారం ముందు అటవీ శాఖకు సమాచారం అందేలా చూడాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వెబ్‌ల్యాండ్‌లో అటవీ భూములుగా నమోదైన సర్వే నంబర్లు, ఫారెస్ట్ లైక్ ఏరియాస్, సి.ఏ ల్యాండ్స్‌కు సంబంధించిన వివరాలను సమగ్రంగా సేకరిస్తున్నట్లు వెల్లడించారు. గతంలో పొరపాటున రెవెన్యూ భూములుగా భావించి పట్టాలు జారీ చేసిన ప్రాంతాలు, సాగులో ఉన్న అటవీ భూములను గుర్తించి తిరిగి ఫారెస్ట్ శాఖకు అప్పగించే అంశంపై కూడా పరిశీలించాలన్నారు. రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాలు, రెవెన్యూ రికార్డుల్లో అడవిగా నమోదైన భూములు, బయోడైవర్సిటీ కలిగిన ఫారెస్ట్ లైక్ ఏరియాస్‌ను మూడు కేటగిరీలుగా విభజించి నివేదికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. డోన్ మండలంలో "అడవి పొరంబోకు" నామకరణంతో ఏర్పడిన సమస్యపై సమగ్ర పరిశీలన చేపట్టాలని ఆదేశించారు. కొత్తకోట గ్రామంలో రెవెన్యూ రికార్డుల్లో ఇంకా అటవీ భూమిగా నమోదై ఉన్న 110 ఎకరాల భూమిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. బనగానపల్లి పరిధిలో ప్రైవేట్ ఆధీనంలో ఉన్న రిజర్వ్ ఫారెస్ట్ భూములపై రీ–చెక్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పాములపాడు మండలంలో ఆర్.ఓ.ఎఫ్.ఆర్ నోటిఫికేషన్ మరియు మ్యాపింగ్ మధ్య ఉన్న వ్యత్యాసాలపై సమగ్ర సర్వే నిర్వహించి మే 26లోపు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అలాగే అజెండా–1, అజెండా–2లకు సంబంధించిన అన్ని వివరాలను మే 25లోగా కలెక్టరేట్‌కు పంపాలని కలెక్టర్ ఆదేశించారు.

# నంద్యాల నుంచి తిరుపతి వైపు వెళ్ళు భక్తులకు శుభ వార్త

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



నంద్యాల జిల్లా నుంచి తిరుపతి వైపు వెళు ్ళ రైలు ప్రయాణికులకు, శ్రీ వేంకటేశ్వరస్వామి భక్తులకు, దక్షిణ మధ్య రైల్వే శాఖ శుభవార్త తెలిపినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి గురువారం ఓ ప్రకటన లో తెలిపారు. నంద్యాల మీదుగా తిరుపతికి సమ్మర్ స్పెషల్ వీక్లీ ట్రైన్ ను సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు నడుపనున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. తిరుపతి నుంచి చర్లపల్లికి కడప, ఎర్రగుంట్ల, నంద్యాల, నడికుడి మీదుగా వారంతపు ఎక్స్ ప్రెస్ ట్రైన్ ను 17443 ను 28 వ తేదీ నడుపనున్నారని. తిరుగు ప్రయాణంలో 17444 నెంబరు ట్రైన్ ను చర్లపల్లి నుంచి నడికుడి, నంద్యాల మీదుగా ఎర్రగుంట్ల , కడప మీదుగా తిరుపతి కి 29 వ తేదీ రెండు ట్రిప్పులు నడుప నున్నారని, ఈ ట్రైన్ తిరుపతి లో సాయంత్రం 4:30 గంటలకు ప్రారంభం అయ్యి నంద్యాల కు రాత్రి 9:00 గంటలకు చేరుకొని చర్లపల్లి కి మరుసటి రోజు ఉదయం 8:30 కి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణం లో చర్లపల్లి లో సాయంత్రం 4:20 కి ప్రారంభించి నంద్యాలకు అర్ధరాత్రి 12:00 గంటలకు చేరుకొని మరుసటి రోజు ఉదయం 7:30 కి తిరుపతి చేరుకుంటుంది. నంద్యాల జిల్లా ప్రజలు, రైలు ప్రయాణికులు ఈ రైలును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

# ఎరువుల అమ్మకాలు నిలుపుదల



**రుద్రవరం. పల్లె వెలుగు :**

మండలంలోని ఆలమూరు గ్రామంలో ఎరువుల దుకాణాన్ని నిలబదల చేసినట్లు వ్యవసాయ అధికారి సుమతి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ... ఆళ్లగడ్డ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయం శేఖర్ తో కలిసి ఆలమూరు గ్రామం లోని మదీనా ఎరువుల దుకాణం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా యూరియా 30.645 మెట్రిక్ టన్నులు,20.20.0.13, ఎరువు 2.3 టన్నులు, ఎం ఓ పి -1. 5 టన్నులు, వాటి విలువ రూ 2,72,030.50 రూపాయల విలువ గల ఎరువులను సరియైన అనుమతి పత్రాలు లేనందువలన 25 రోజుల వరకు అమ్మకాలు నిలుపుదల చేసినట్లు వారు తెలిపారు.

# సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన 'కాక్రోచ్ జనతా పార్టీ'-యువత అసంతృప్తికి కొత్త రూపమా..?

**న్యూఢిల్లీ పల్లె వెలుగు మే 21 :-**




దేశవ్యాప్తంగా సోషల్ మీడియాలో ప్రస్తుతం "కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి)" పేరుతో కొత్త ట్రెండ్ వైరల్ అవుతోంది. ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ (ట్విట్టర్), ఫేస్‌బుక్, యూట్యూబ్ వంటి సోషల్ మీడియా వేదికలలో ఈ పేరుతో మీమ్స్, పోస్టులు, వీడియోలు భారీగా షేర్ అవుతున్నాయి. యువతలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్యలు, ప్రభుత్వ వ్యవస్థలపై అసంతృప్తి, రాజకీయాలపై వ్యంగ్యంగా స్పందించే క్రమంలో ఈ "కాక్రోచ్ జనతా పార్టీ" ట్రెండ్ ప్రారంభమైనట్లు సమాచారం. సోషల్ మీడియాలో వ్యంగ్య రాజకీయ ఉద్యమంగా మొదలైన ఈ ట్రెండ్ ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యల నేపథ్యంలో యువతను "కాక్రోచ్"లతో పోల్చారనే విమర్శలు రావడంతో దీనిపై సోషల్ మీడియాలో తీవ్ర చర్చ జరిగింది. దీనిని వ్యంగ్యంగా తీసుకున్న కొంతమంది యువకులు "మేమే కాక్రోచ్‌లు" అంటూ పోస్టులు పెట్టడం ప్రారంభించారు. అనంతరం "కాక్రోచ్ జనతా పార్టీ" పేరుతో సోషల్ మీడియా ఉద్యమం రూపుదిద్దుకుంది. ఈ ఉద్యమానికి అభిజీత్ దిప్కే అనే సోషల్ మీడియా కార్యకర్త శ్రీకారం చుట్టినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. కొద్ది రోజుల వ్యవధిలోనే లక్షలాది మంది ఫాలోవర్లు ఈ పేజీలను అనుసరించడం విశేషం. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ ట్రెండ్‌కు భారీ స్పందన లభిస్తోందని సమాచారం. 'నిరుద్యోగం', 'పరీక్షల ఒత్తిడి', 'రాజకీయ వ్యవస్థపై అసంతృప్తి', 'యువత సమస్యలు' వంటి అంశాలను వ్యంగ్యంగా ప్రస్తావిస్తూ మీమ్స్, పోస్టులు వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా జెన్–Z యువత ఈ ట్రెండ్‌ను ఎక్కువగా ప్రోత్సహిస్తున్నట్లు సోషల్ మీడియా విశ్లేషకులు చెబుతున్నారు. అయితే ఇది అధికారిక రాజకీయ పార్టీ కాదని, ప్రస్తుతం సోషల్ మీడియాలో వ్యంగ్య ఉద్యమంగా మాత్రమే కొనసాగుతోందని తెలుస్తోంది. అయినప్పటికీ దేశ రాజకీయాలపై యువత అభిప్రాయాలను బలంగా వ్యక్తపరిచే వేదికగా ఇది మారిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

పల్లె వెలుగు అవినీతిపై నిఘా RNI-APTEL/2012/46499



## ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందువలన ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**- తహసీల్దార్ నాగమణి**

**పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి ( మే 21 ):---**



బేతంచెర్ల మండల ప్రజలు ప్రస్తుత వేసవికాలంలో చాలా జాగ్రత్తగా ఉండాలని తహసీల్దార్ నాగమణి గురువారం ఓ ప్రకటన లో తెలిపారు. ఆమె మాట్లాడుతూ... ప్రస్తుతం బేతంచర్ల మండలంలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతుండడంతో ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఆమె తెలియజేశారు. అత్యవసర పనులు లేకపోతే ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు బయటకు వెళ్లరాదని ఆమె అన్నారు. ప్రజలు ఎక్కువగా నీరు,మజ్జిగ , కొబ్బెర నీరు వంటి ద్రవపదార్థాలు తీసుకోవాలని ఆమె తెలిపారు. బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ లేదా తలకు కప్పుకునే వస్త్రాలు ఉపయోగించాలన్నారు. ఎవరికైనా వేడిగాలి కారణంగా తలనొప్పి,వాంతులు, నీరసం, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని ఆమె తెలియజేశారు.

## జొన్న రైతుకు “కొండంత అండగా“ ఎమ్మెల్యే గౌరు చరితమ్మ

**ప్రతి రైతు గింజ కొంటారు, ఎవరూ ఆందోళన చెందవద్దు: ఎమ్మెల్యే గౌరు చరితమ్మ**

**గడివేముల మండలం టిడిపి కన్వీనర్ దిలీప్ కుమార్ రెడ్డిద**





పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితమ్మ చొరవతో జొన్న రైతులకు మరోసారి అండగా నిలిచారు. గడివేముల మండలంలో దాదాపు 10 వేల టన్నుల జొన్నలు ప్రభుత్వం కొనేటట్లుగా గత రోజులలో ఎమ్మెల్యే చొరవ తీసుకున్న విషయం తెలిసిందే. ఆ ప్రక్రియ విజయవంతంగా ముగిసి, జొన్నలు ప్రభుత్వానికి అమ్మిన మరుసటి రోజు అమ్మిన సొమ్ము జమ అవడంతో రైతులు ఆనందోత్సాహంలో ఉన్నారు. గడివేముల మండలానికి కేటాయించిన దాదాపు 10 వేల టన్నుల ధాన్యం దిగుమతి కేంద్రాలకు చేరిన వెంటనే కొనుగోలు నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ మండల నాయకులు,రైతులు ఎమ్మెల్యే గౌరు చరితమ్మ దృష్టికి తీసుకోగా వెంటనే వ్యవసాయ శాఖా మంత్రితో మాట్లాడి అదనపు కేటాయింపులు జరపాలని విన్నవించారు. ఎమ్మెల్యే కోరినట్లుగా అదనపు కేటాయింపు రెండు రోజులలో కేటాయిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు గారు తెలిపినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కొంతమంది తెలిసి తెలియక ట్రక్ షీట్లు లేక దిగుమతి కేంద్రాల వద్ద నిలబడిపోయిన వాహనాలకు కూడా ఎమ్మెల్యే గారు మంచి మనసుతో అధికారులతో మాట్లాడి అప్పటికప్పుడు ట్రక్ షీట్లు ఇప్పించి దిగుమతికి సిద్ధం చేయడంతో రైతులు చాలా సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గడివేముల టిడిపి మండల అధ్యక్షులు పంట దిలీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రెండురోజుల్లో అదనపు కేటాయింపు వస్తుంది కాబట్టి ఏ ఒక్క రైతు ఆందోళన చెందకుండా కేటాయింపు వచ్చిన తరువాత ప్రతి ఒక్క రైతు ధాన్యం ప్రభుత్వం కొనడానికి సిద్ధంగా ఉంది కాబట్టి కేంటాయింపు జరిగిన తరువాత ట్రక్ షీట్లు చేయించుకున్న తరువాత మాత్రమే గిడ్డంగులకు ధాన్యాన్ని తీసుకువెళ్లాలని, ఎవరూ ట్రక్ షీట్లు లేకుండా గోడౌన్ల దగ్గరికి ధాన్యం తీసుకువెళ్ళవద్దని కోరారు. అన్నీ విధాల రైతులను ఆదుకుంటున్న ఎమ్మెల్యే చరితమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పంట దిలీప్ కుమార్ రెడ్డి తెలిపారు.

## రాష్ట్ర మంత్రి వర్యులు కొల్లు రవీంద్ర వారిని మర్యాదపూ ర్వకంగా కలిసిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్

**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**



కర్నూలు కలెక్టర్ కార్యాలయంలో గురు వారం రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

# సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల నిర్మాణాలకు భూసేకరణ ప్రక్రియ వేగవంతం

**రైతుల సమ్మతితో నష్టపరిహార ప్రతి పాదనలకు ఆమోదం - కలెక్టర్ జి. రాజకుమారి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



పట్టణాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్య వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్ (ఎస్ టి పి ఎస్) నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ నెంబర్ లో సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల నిర్మాణం కొరకు నందికొట్కూరు, ఆత్మకూరు మున్సిపాలిటీల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, నందికొట్కూర్, ఆత్మకూరు మండల తాసిల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నందికొట్కూరు, ఆత్మకూరు మున్సిపాలిటీలలో సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్ (ఎస్ టి పి ఎస్) నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 704లో ఉన్న రెండు ఎకరాల భూమికి సంబంధించి రైతు సమ్మతి తెలిపినందున, ఆ భూమి భూసేకరణ ప్రతిపాదనను తదుపరి ఆమోద ప్రక్రియకు పంపేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 759లో సుమారు 1.50 ఎకరాల భూమికి సంబంధించి రైతుతో సావధానంగా చర్చించి సంబంధిత ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పట్టణాల్లో శాశ్వత పారిశుధ్య నిర్వహణ, కాలుష్య నియంత్రణ మరియు ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా ఎస్టిపి నిర్మాణాలు అత్యంత కీలకమని, ఇందుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా, రైతుల సహకారంతో ముందుకు తీసుకెళ్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

# అహంకార పాలనకు బలైన దళిత మేధావి డాక్టర్ సుధాకర్: ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి









**ప్యాపిలిలో డాక్టర్ సుధాకర్ జ్ఞాపకార్థం కొవ్వొత్తులతో ఘన నివాళి**

**ప్రశ్నించినందుకే మానసిక రోగిగా ముద్ర వేశారు**

**అరాచక పాలనకు ప్రజలు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారు**

**బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం**

**పల్లె వెలుగు -ప్యాపిలి**

కరోనా కష్టకాలంలో ప్రజల ప్రాణాల కోసం, కనీస రక్షణ పరికరాల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు అహంకార పాలన బలిగొన్న దళిత మేధావి, దివంగత డాక్టర్ సుధాకర్ మరణం రాష్ట్ర చరిత్రలోనే ఒక నల్లటి అధ్యాయమని డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్యాపిలి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత మేధావి డాక్టర్ సుధాకర్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల ముఖ్య అతిథిగా పాల్గొని, కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ సుధాకర్ మరణం కేవలం ఒక వ్యక్తి మరణం కాదని, అది గత ప్రభుత్వ అహంకారానికి, అణచివేతకు ప్రతీక అని అన్నారు. “కరోనా సమయంలో ప్రజల ఆరోగ్యం కోసం పోరాడిన ఒక ప్రభుత్వ వైద్యుడు ‘మాస్కులు ఇవ్వండి.. రక్షణ పరికరాలు అందించండి’ అని అడిగినందుకే ఆయనను తీవ్రంగా అవమానించారు. మానసిక రోగిగా ముద్ర వేసి, నడిరోడ్డుపై పోలీసులతో చేతులు కట్టించి అమానుషంగా ప్రవర్తించిన తీరు రాష్ట్ర ప్రజల హృదయాలను కలచివేసింది“ అని గుర్తు చేశారు. రాజ్యాంగ హక్కులను కాలరాశారు.. ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన గత ప్రభుత్వం, నిజం మాట్లాడిన వారిని అణగదొక్కడమే లక్ష్యంగా పెట్టుకుందని మండిపడ్డారు. దళితులు, బడుగు బలహీన వర్గాలు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం, అరెస్టులు చేయడం గత పాలకులకు అలవాటుగా మారిందని విమర్శించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులను సైతం కాలరాస్తూ, దళిత సమాజం గౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించారని ధ్వజమెత్తారు. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా మేధావులు, మానవ హక్కుల సంఘాలు స్పందించినా నాటి పాలకుల్లో కనీస మానవత్వం లోపించిందన్నారు. ప్రజలు సరైన బుద్ధి చెప్పారు.. అధికార మదంతో ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కిన గత పాలకులకు ప్రజలు ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పారని, అలాంటి అరాచక పాలనను తిరస్కరించి ప్రజాస్వామ్యానికి మద్దతుగా నిలిచారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. డాక్టర్ సుధాకర్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సమాజంలో ఇలాంటి దౌర్జన్యాలు పునరావృతం కాకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్, ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా రేణుక, మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, కాజా పీర్, రాజా నారాయణమూర్తి, లక్ష్మీనారాయణ, సుదర్శన్, ఆర్ ఈ నాగరాజు,మధు, నేరేడుచర్ల వెంకటేష్, రామకృష్ణ, కమతం భాస్కర్ రెడ్డి, వెంకట రాముడు,ఎస్కేవలి, చల్లావీర, వెంకటేష్, ఆర్సి మద్దిలేటి,బాల రంగన్న, బాలకృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మన జెండా'కు విశేష స్పందన:

# బీజేపీలో చేరిన యువత, కుటుంబాలు







**పల్లె వెలుగు-ప్యాపిలి**

ప్యాపిలి మండలంలోని మామిళ్లపల్లి, బోయిన చెరువుపల్లి గ్రామాలలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన "మన ఊరు మన జెండా" కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమం స్ఫూర్తితో ఆయా గ్రామాల పెద్దలు, యువత, పలు కుటుంబాలు భారీ సంఖ్యలో బీజేపీలో చేరారు. ప్యాపిలి మండల అధ్యక్షులు దామోదర్ నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ అభిరుచి మధు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రధాని మోదీ సంక్షేమ పాలనకు ఆకర్షితులై చేరికలు: డాక్టర్ అభిరుచి మధు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ అభిరుచి మధు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే ప్రజలను బీజేపీ వైపు ఆకర్షిస్తున్నాయని పేర్కొన్నారు. పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, మహిళా సాధికారత, యువతకు ఉపాధి కల్పన ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, జల్ జీవన్ మిషన్, ఆయుష్మాన్ భారత్, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, స్వచ్ఛ భారత్ మిషన్ వంటి పథకాల ద్వారా కోట్లాది మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని ఆయన వివరించారు. గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్న నిబద్ధతను విశ్వసించి, రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగురవేయాలని, కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన ప్రముఖులు: చక్క మద్దిలేటి, మైల మహేంద్ర, ఓబులరెడ్డి, సాయి, మల్లికార్జున, సోమశేఖర్, నాగేశ్వరరావు, పెద్ద ఓబయ్య, సుంకన్న, రంగస్వామి, లక్ష్మిరెడ్డి, రామచంద్ర, నాగేష్ తదితర యువకులు పార్టీలో చేరారు. బోయిన చెరువుపల్లి గ్రామం: మల్లయ్య, వెంకటరాముడు, రాజు, శ్రీనివాసులు, గాజుల వెంకటరాముడు తదితరులు తమ అనుచరులతో కలిసి సుమారు 10 కుటుంబాలు బీజేపీ తీర్థం పుచ్చుకున్నాయి. కొత్తగా పార్టీలో చేరిన వారికి డాక్టర్ అభిరుచి మధు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. హాజరైన ముఖ్య నేతలు: ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఇన్‌చార్జ్ అంబటి సుబ్బారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సందు వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఒంటెద్దుబండి కిరణ్, కిసాన్ మోర్చా రాయలసీమ జోన్ ఇన్‌చార్జ్ తిమ్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కేసీ మద్దిలేటి, బీజేపీ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ భాస్కర్ సొప్పాకుల, యువ మోర్చా ప్యాపిలి మండల అధ్యక్షుడు పీ. శివ కేశవ్ మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముస్లిం పెద్దలకు బక్రీద్ పండగ గురించి గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి సూచనలు తెలియజేశారు







**గడివేముల పల్లె వెలుగు దిన పత్రిక**

నంద్యాల జిల్లా గడివేముల మండలం పరిధిలోగల అన్ని గ్రామాల ముస్లిం మత పెద్దలతో ఎస్సై సి సి నాగార్జున రెడ్డి సమావేశం ఏర్పాటు చేసి వారికి ముందస్తుగా బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ.. త్యాగానికి, అల్లాహ్ పట్ల భక్తికి ప్రతీక అయిన 'బక్రీద్' (ఈద్-ఉల్-అధా) పండుగను ఆనందోత్సాహాలతో, సురక్షితంగా జరుపుకోవడానికి ముస్లిం మత పెద్దలు కొన్ని కీలకమైన ముందస్తు సూచనలు జారీ చేస్తారు. పండుగ ఆచరణలు మరియు సూచనలు: ఖుర్బానీ (బలి): ఇస్లామిక్ నిబంధనల ప్రకారం, ఆరోగ్యకరమైన మరియు లోపాలు లేని జంతువులను మాత్రమే ఎంపిక చేసుకోవాలి. మాంఛి పంపిణీ: వ్యక్తిగత మరియు శుభ్రత, పరిశుభ్రత: పండుగ రోజున జంతు వ్యర్థాలను వీధుల్లో పడేయకుండా, మున్సిపల్ గ్రామపంచాయ తీనిబంధనల ప్రకారం సురక్షితంగా పూడ్చిపెట్టాలి. పరిసరాల పరిశుభ్రత పాటించడం అత్యంత ముఖ్యం. ఈద్ నమాజ్: బక్రీద్ రోజు ఉదయం మసీదులు లేదా ఈద్గాహ్ లలో జరిగే సామూహిక ప్రార్థనలలో (నమాజ్) భక్తిశ్రద్ధలతో పాల్గొనాలి. దానధర్మాలు: పండుగ రోజున పేదలకు, అనాథలకు దానధర్మాలు (సదఖాలు) చేయడం ద్వారా పండుగ సార్థకతను చాటుకోవాలి. గ్రామంలో యువత స్నేహితుల పార్టీ బాగుంటుందో ఇతరులతో కలసి సమాజానికి ప్రజలకు ఇబ్బంది కలగకుండా బంధుమిత్రులతో కలిసి సంతోషంగా గడుపుకోవాలని పలు సూచనలు సి సి నాగార్జున రెడ్డి సూచనలు తెలియజేశారు. గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉంటే పోలీసువారి దృష్టికి తీసుకురావాలని ఈ సమావేశంలో ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## మైన్స్ అండ్ జియాలజీ అధికా రులతో సమీక్ష నిర్వహించిన మంత్రి కొల్లు రవీంద్ర





**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**

కర్నూలు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్ర గనుల, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర మైన్స్ అండ్ జియాలజీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఏ.సిరి, మరియు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ,జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తదితరులు పాల్గొన్నారు.

## భానుడు భగ్గుమంటున్నాడు

**అప్రమత్తంగా ఉండండి .**

**గడివేముల మండలం తాసిల్దార్ వెంకటరమణ**

నంద్యాల జిల్లాలో రానున్న వారం రోజుల పాటు తీవ్ర వడగాల్పులు నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ గారు కోరినారు . కావున గడివేముల మండల ప్రజలు మధ్యాహ్న వేళల్లో బయటకు రావద్దని, అత్యవసరమైతే ఉదయం 9 గంటల లోపు లేదా సాయంత్రం 5 గంటల తర్వాత మాత్రమే పనులు చూసుకోవాలని తెలుపడమైనది. సదుల ప్రాంతాలకు వెళ్లి రైతులు కచ్చితంగా తాగునీటి ఏర్పాటు చేసుకుంటే చాలా మంచి ఉండదని ఆయన తెలిపారు. వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరడమైనది. తాగునీరు, మజ్జిగ, నిమ్మరసం, ఓఆర్ఎస్ వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి .ఎండలో బయటకు వెళ్లేటప్పుడు, కాళ్ళకు చెప్పులు , గొడుగు, టోపీ, పలుచటి దుస్తులు వినియోగించాలని కోరడమైనది. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరడమైనది. తహశీల్దార్ వెంకటరమణ తెలియజేశారు.

## హోం గార్డ్స్ కుటుంబాలకు రూ.4 లక్షల ఆర్థిక సహాయం

**చెక్కులు అందజేసిన హోంగార్డ్స్ సదరన్ రిజియన్ కమాండెంట్ యం. మహేష్ కుమార్**





**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ వారి ఆదేశాల మేరకు హోం గార్డ్స్ కాంట్రిబ్యూషన్ ఫండ్ నుం డి మంజూరైన చెక్కులను జిల్లా పోలీసు కార్యాలయంలో హోం గార్డ్స్ సదరన్ రీజియన్ కమాండెంట్ యం. మహేష్ కుమార్ గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కాంట్రిబ్యూషన్ ఫండ్ నుండి మంజూరైన మొత్తంరూ.4 లక్షల విలువైన రెండు చెక్కులను హోం గార్డ్స్ కుటుంబ సభ్యులకు అంద జేశారు. ఆదోని యూనిట్‌కు చెందిన హోం గార్డు వెంక టేశులు పదవీ విరమణ పొందారు. రిటైర్మెంట్ గ్రాంట్ కింద రూ.2 లక్షల చెక్కును అందజేశారు. కర్నూలు యూనిట్‌కు చెందిన హోంగార్డు కృష్ణ మృతి చెందారు. అతని భార్య సునీత కు మరణానంతర సహా యంగా రూ.2 లక్షల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో హోం గార్డు ఆర్ఐ పోతల రాజు, ఏఆర్ ఎస్సైలు కాంతరెడ్డి, ఎం. మహేశ్వరయ్య, మల్లికార్జున రెడ్డి, పోలీసు సిబ్బంది మరియు హోం గార్డ్స్ పాల్గొన్నారు.

# కర్నూలు-కోడుమూరు రోడ్డులో రోడ్డు ప్రమాదం: వంట మాస్టర్ దుర్మరణం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



కర్నూలు-కోడుమూరు రహదారిపై బుధవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. పోలీసులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... నగరంలోని ఎన్టీఆర్ బిల్డింగ్స్ ప్రాంతానికి చెందిన సిద్ధరాముడు (55, తండ్రి: దివంగత మొతప్ప) వంట మాస్టర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. బుధవారం రాత్రి 8 గంటల సమయంలో ఆయన ఎప్పటిలాగే వంట పనికై నడుచుకుంటూ వెళ్తుండగా, తాజ్ ఫంక్షన్ హాల్ సమీపంలో ఏపీ 21 టీజెడ్ 7681 నంబరు గల ఆటో వేగంగా వచ్చి ఆయనను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సిద్ధరాముడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి చికిత్స నిమిత్తం ఆయనను కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (++ఎ)కి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం తెల్లవారుజామున 2:30 గంటల ప్రాంతంలో సిద్ధరాముడు మృతి చెందారు. మృతుడి వద్ద ఉన్న ఫోన్ ద్వారా వివరాలు సేకరించిన పోలీసులు, బంధువులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై ట్రాఫిక్ సీఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలను విశ్లేషించేందుకు ఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# 44పై ట్రాఫిక్ ఆటంకాల తొలగింపు -పలు షోరూమ్‌లకు నోటీసులు





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 44) పై వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్న ఆక్రమణలను గురువారం ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. ట్రాఫిక్ సీఐ ఆధ్వర్యంలో సిబ్బంది సంతోష్ నగర్ నుండి 'మిస్టర్ ఇడ్లీ' హోటల్ వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డును ఆక్రమించి, కస్టమర్ల వాహనాలను ఇష్టానుసారంగా రోడ్డుపైనే పార్క్ చేయిస్తున్న పలు కమర్షియల్ షోరూమ్‌ల యాజమాన్యాలపై సీఐ ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తూ, సదరు షోరూమ్‌లకు అక్కడికక్కడే నోటీసులు జారీ చేశారు. రోడ్లపై వాహనాలు నిలిపితే చట్టపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

# నిప్పుల కుంపటిలో దేశం

## చెలరేగుతున్న సూరీడు



ఉత్తరం, దక్షిణం అని తేడా లేకుండా సూరీడు చెలరేగిపోతున్నాడు. యావత్‌దేశం ఎండల బారిన పడి మలమల మాడుతోంది. దేశ రాజధాని ఢిల్లీ గురువారం నిప్పుల కుంపటిలా మారింది.న్యూఢిల్లీ, మే 21: ఉత్తరం, దక్షిణం అని తేడా లేకుండా సూరీడు చెలరేగిపోతున్నాడు. యావత్‌దేశం ఎండల బారిన పడి మలమల మాడుతోంది. దేశ రాజధాని ఢిల్లీ గురువారం నిప్పుల కుంపటిలా మారింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు 31.9 డిగ్రీల సెల్సియస్ వద్ద నమోదయ్యాయి. గరిష్ఠం ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలను చేరే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఢిల్లీలో ఈ స్థాయి ఉష్ణోగ్రతలు 14 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి. దీంతో భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇక యూపీ ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఆ రాష్ట్రంలోని బాందాలో బుధవారం 48 డిగ్రీలు నమోదైంది. దేశంలోనే అత్యధికం. ప్రయాగ్‌రాజ్ (46.4), ఝాన్సీ (45.9), వారణాసి (43) తదితర ప్రాంతాల్లోనూ ఎండలు తీవ్రంగానే ఉన్నాయి. ఎండల కారణంగానే పంట దెబ్బతినే ప్రమాదం ఉన్నందున యూపీలో పలు ప్రాంతాల్లో రైతులు వరినాట్లను వాయిదా వేస్తున్నారు.అలీగఢ్ వంటి పట్టణాల్లోనైతే మధ్యాహ్నం వేళల్లో లాక్‌డౌన్ విధించినట్లుగా.. రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. వచ్చే 3 రోజులు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొంటూ ఐఎండీ యూపీకి రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాజస్థాన్‌లోని జైపూర్, అల్వార్ నగరాల్లో రోడ్లను చల్లబరచటానికి అధికారులు ట్యాంకర్లతో నీళ్లు చల్లిస్తున్నారు.

# దళితులపై దాడులు చేస్తే కఠిన చర్యలు -ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి





పాణ్యంలో ఘనంగా దళిత హక్కుల పరిరక్షణ కొవ్వొత్తుల ర్యాలీ

పాల్గొన్న టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత, కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ -కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ రక్షణ: నేతల స్పష్టీకరణ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో దళితులపై జరిగిన దాడులు, అన్యాయాలకు నిరసనగా నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కల్లూరు అర్బన్ 33వ వార్డు పరిధిలోని పాత కల్లూరు ఎన్టీఆర్ విగ్రహం నుండి ఇందిరమ్మ కట్ట వరకు సాగిన ఈ నిరసన ర్యాలీలో స్థానిక ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో డాక్టర్ సుధాకర్ ఘోర అవమానానికి గురికావడం, ఎమ్మెల్సీ అనంతబాబు చేతిలో డ్రైవర్ సుబ్రమణ్యం దారుణ హత్యకు గురికావడం వంటి ఘటనలు దళితులపై జరిగిన అరాచకాలకు పరాకాష్ట అని మండిపడ్డారు. నాటి వైసీపీ పాలనలో దళితులకు రక్షణ కరువైందని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్య రక్షణే ధ్యేయం: రాష్ట్రంలో కొలువుదీరిన కూటమి ప్రభుత్వంలో దళితులపై దాడులు, అన్యాయాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని నేతలు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ పూర్తి రక్షణ కల్పించే బాధ్యతను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్నారని, ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, స్థానిక కౌన్సిలర్లు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, దళిత సంఘాల ప్రతినిధులు మరియు అభిమానులు పాల్గొని నిరసన తెలిపారు.

# రాజీవ్ గాంధీకి సీఎం ఘన నివాళులు

సాంకేతిక విప్లవానికి మార్గదర్శి అన్నారు

మహిళా రిజర్వేషన్లపై కీలక విజ్ఞప్తి

హైదరాబాద్, మే 21 పల్లె వెలుగు



మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం ఎదుట ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి ముఖ్యమంత్రి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, దేశ అభివృద్ధిలో రాజీవ్ గాంధీ చేసిన సేవలను విస్తృతంగా గుర్తుచేశారు. రాజీవ్ గాంధీ దేశ రాజకీయాల్లో యువ నాయకత్వానికి ప్రతీకగా నిలిచారని ముఖ్యమంత్రి అన్నారు. దేశాన్ని ఆధునిక దిశగా తీసుకెళ్లడంలో ఆయన ఆలోచనలు ఎంతో దూరదృష్టితో కూడుకున్నవని వివరించారు. ముఖ్యంగా ఇరవై ఒకటో శతాబ్దంలో దేశం సాంకేతిక రంగంలో ముందుకు వెళ్లేలా ఆయన వేసిన పునాదులు నేటికీ దేశ ప్రగతికి ఉపయోగపడుతున్నాయని చెప్పారు. దేశ యువత భవిష్యత్తును ముందుగానే అంచనా వేసి కంప్యూటర్ సాంకేతికతను ప్రోత్సహించారని కొనియాడారు. దేశంలో కంప్యూటర్ రంగాన్ని ప్రోత్సహించడం, సమాచార సాంకేతిక విప్లవానికి దారి వేయడం, టెలికాం రంగాన్ని విస్తరించడం వంటి అనేక కీలక నిర్ణయాలు రాజీవ్ గాంధీ పాలనలోనే ప్రారంభమయ్యాయని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అప్పట్లో కంప్యూటర్లను వ్యతిరేకించిన వారు ఉన్నప్పటికీ, భవిష్యత్తు అవసరాలను అర్థం చేసుకొని దేశాన్ని ఆధునిక ప్రపంచానికి దగ్గర చేసిన నాయకుడు రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు. యువతను సాంకేతిక ప్రపంచానికి సిద్ధం చేయడమే కాకుండా, దేశ పాలనలో మహిళలకు కూడా కీలక స్థానం కల్పించాలనే ఆలోచన రాజీవ్ గాంధీకి ఉండేదని ముఖ్యమంత్రి తెలిపారు. దేశాభివృద్ధిలో మహిళల పాత్ర పెరిగితేనే సమాజం పురోగమిస్తుందని ఆయన నమ్మారని చెప్పారు. అందుకే స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా దేశవ్యాప్తంగా వేలాది మహిళలు రాజకీయాల్లోకి వచ్చారని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మహిళలకు అవకాశాలు కల్పించడంలో రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకంగా నిలిచాయని తెలిపారు. మహిళల భాగస్వామ్యం లేకుండా దేశ పురోగతి సాధ్యం కాదని ఆయన భావించారని అన్నారు. లోక్‌సభ, శాసనసభల్లో మహిళా రిజర్వేషన్ల అంశంపై కూడా ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశానికి సంబంధించి ఎలాంటి చిక్కుముడులు లేకుండా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి బిల్లును మరోసారి ప్రవేశపెట్టాలని ప్రధానమంత్రిని కోరారు. మహిళలకు మరింత రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం కాలానుగుణ అవసరమని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రంతో ఇందిరా గాంధీ కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉందని కూడా రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియా గాంధీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించి తీసుకున్న ఆ నిర్ణయం రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని వివరించారు. రాజీవ్ గాంధీ ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, యువత భవిష్యత్తు, మహిళా సాధికారత లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. మహిళలకు అవకాశాలు కల్పించడంలో రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకంగా నిలిచాయని తెలిపారు. మహిళల భాగస్వామ్యం లేకుండా దేశ పురోగతి సాధ్యం కాదని ఆయన భావించారని అన్నారు. లోక్‌సభ, శాసనసభల్లో మహిళా రిజర్వేషన్ల అంశంపై కూడా ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశానికి సంబంధించి ఎలాంటి చిక్కుముడులు లేకుండా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి బిల్లును మరోసారి ప్రవేశపెట్టాలని ప్రధానమంత్రిని కోరారు. మహిళలకు మరింత రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం కాలానుగుణ అవసరమని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రంతో ఇందిరా గాంధీ కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉందని కూడా రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియా గాంధీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించి తీసుకున్న ఆ నిర్ణయం రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని వివరించారు. రాజీవ్ గాంధీ ఆలోచనలను స్ఫూర్తిగా మహిళలకు అవకాశాలు కల్పించడంలో రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకంగా నిలిచాయని తెలిపారు. మహిళల భాగస్వామ్యం లేకుండా దేశ పురోగతి సాధ్యం కాదని ఆయన భావించారని అన్నారు. లోక్‌సభ, శాసనసభల్లో మహిళా రిజర్వేషన్ల అంశంపై కూడా ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశానికి సంబంధించి ఎలాంటి చిక్కుముడులు లేకుండా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి బిల్లును మరోసారి ప్రవేశపెట్టాలని ప్రధానమంత్రిని కోరారు. మహిళలకు మరింత రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం కాలానుగుణ అవసరమని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రంతో ఇందిరా గాంధీ కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉందని కూడా రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియా గాంధీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించి తీసుకున్న ఆ నిర్ణయం రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని వివరించారు. రాజీవ్ గాంధీ ఆలోచనలను స్ఫూర్తిగా మహిళలకు అవకాశాలు కల్పించడంలో రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకంగా నిలిచాయని తెలిపారు. మహిళల భాగస్వామ్యం లేకుండా దేశ పురోగతి సాధ్యం కాదని ఆయన భావించారని అన్నారు. లోక్‌సభ, శాసనసభల్లో మహిళా రిజర్వేషన్ల అంశంపై కూడా ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశానికి సంబంధించి ఎలాంటి చిక్కుముడులు లేకుండా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి బిల్లును మరోసారి ప్రవేశపెట్టాలని ప్రధానమంత్రిని కోరారు. మహిళలకు మరింత రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం కాలానుగుణ అవసరమని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రంతో ఇందిరా గాంధీ కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉందని కూడా రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియా గాంధీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించి తీసుకున్న ఆ నిర్ణయం రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని వివరించారు. రాజీవ్ గాంధీ ఆలోచనలను స్ఫూర్తిగా ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డులో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**మొక్కజొన్న కొనుగోళ్లపై ప్రత్యేక సమీక్ష**

**రైతులకు ఇబ్బందులు లేకుండా ఆదేశాలు**

**వేగవంతంగా అన్‌లోడింగ్ చేయాలని సూచన**

**కొత్తగూడెం, మే 21  మే 21  పల్లె వెలుగు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని కొత్తగూడెం వ్యవసాయ కమిటీ మార్కెట్‌ను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. మార్కెట్ యార్డులో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోలు, నిల్వలు, అన్‌లోడింగ్ ప్రక్రియలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. వివిధ మండలాల నుంచి రైతులు తీసుకొచ్చిన ట్రాక్టర్లు, లారీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం మార్కెట్‌లో సుమారు రెండువేల ఐదు వందల మెట్రిక్ టన్నుల గోడౌన్ సామర్థ్యం అందుబాటులో ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, గుండాల మండలాలకు చెందిన మొక్కజొన్నను ఈ మార్కెట్‌కు అనుసంధానం చేసినట్లు తెలిపారు. రైతులు తీసుకొచ్చే పంటను వేగంగా స్వీకరించేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. మొక్కజొన్న అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. రైతులు ఎక్కువసేపు వేచి ఉండాల్సిన పరిస్థితి రాకుండా అవసరమైన హమాలీలు, యంత్ర పరికరాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రస్తుతం మార్కెట్‌లో నూట పది మంది హమాలీలు విధుల్లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. మొక్కజొన్న బస్తాల తూకం, నిల్వ, రవాణా ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. గోడౌన్లలో నిల్వలను శాస్త్రీయ పద్ధతుల్లో భద్రపరచాలని, నాణ్యత ప్రమాణాలను పాటించాలని అధికారులను ఆదేశించారు. పంట నిల్వలో ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. మార్కెట్ యార్డుకు వచ్చే రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని కూడా కలెక్టర్




సూచించారు. తాగునీరు, విశ్రాంతి కోసం నీడ, పారిశుధ్య ఏర్పాట్లు, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడకుండా ప్రతి అంశాన్ని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్లలో రైతులకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు. రైతు సంక్షేమం దృష్టిలో పెట్టుకుని కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ శిరీష, వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ శాఖ సిబ్బంది, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. మార్కెట్ యార్డుకు వచ్చే రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని కూడా కలెక్టర్ సూచించారు. తాగునీరు, విశ్రాంతి కోసం నీడ, పారిశుధ్య ఏర్పాట్లు, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడకుండా ప్రతి అంశాన్ని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్లలో రైతులకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు. రైతు సంక్షేమం దృష్టిలో పెట్టుకుని కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ శిరీష, వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ శాఖ సిబ్బంది, ఇతర సంబంధిత అధికారులుజాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. మార్కెట్ యార్డుకు వచ్చే రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని కూడా కలెక్టర్ సూచించారు. తాగునీరు, విశ్రాంతి కోసం నీడ, పారిశుధ్య ఏర్పాట్లు, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడకుండా ప్రతి అంశాన్ని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్లలో రైతులకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు. రైతు సంక్షేమం దృష్టిలో పెట్టుకుని కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ శిరీష, వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ శాఖ సిబ్బంది, ఇతర సంబంధిత అధికారులుజాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. మార్కెట్ యార్డుకు వచ్చే రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని కూడా కలెక్టర్ సూచించారు. తాగునీరు, విశ్రాంతి కోసం నీడ, పారిశుధ్య ఏర్పాట్లు, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడకుండా ప్రతి అంశాన్ని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్లలో రైతులకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు. రైతు సంక్షేమం దృష్టిలో పెట్టుకుని కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ శిరీష, వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ శాఖ సిబ్బంది, ఇతర సంబంధిత అధికారులుజాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. మార్కెట్ యార్డుకు వచ్చే రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని కూడా కలెక్టర్ సూచించారు. తాగునీరు, విశ్రాంతి కోసం నీడ, పారిశుధ్య ఏర్పాట్లు, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడకుండా ప్రతి అంశాన్ని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్లలో రైతులకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు. రైతు సంక్షేమం దృష్టిలో పెట్టుకుని కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ శిరీష, వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ శాఖ సిబ్బంది, ఇతర సంబంధిత అధికారులు రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని జిల్లా యంత్రాంగం వెల్లడించింది.

# యురేనియం నిల్వలను తరలించే ప్రసక్తే లేదు

**మే 21  పల్లె వెలుగు**

యురేనియం నిల్వలను తరలించే ప్రసక్తే లేదు శుద్ధి చేసిన యురేనియం నిల్వలకు సంబంధించి ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ సంచలన ప్రకటన చేశారు. తమ దేశంలోని యురేనియం నిల్వలను తరలించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఖమేనీ చేసిన ఈ ప్రకటన అమెరికా–ఇజ్రాయెల్‌తో ఉద్రిక్తతలను మరింత పెంచుతుందని భావిస్తున్నారు. (అగ్రరాజ్యానికి తెగేసి చెప్పిన మొజ్తబా ఖమేనీ.  శుద్ధి చేసిన యురేనియం నిల్వలకు సంబంధించి ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ సంచలన ప్రకటన చేశారు. తమ దేశంలోని యురేనియం నిల్వలను తరలించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఖమేనీ చేసిన ఈ ప్రకటన అమెరికా–ఇజ్రాయెల్‌తో ఉద్రిక్తతలను మరింత పెంచుతుందని భావిస్తున్నారు. అణ్వాయుధ తయారీకి సమీప స్థాయిలో ఉన్న యురేనియం నిల్వలు తప్పనిసరిగా దేశంలోనే ఉండాలని ఆయన ఆదేశించారు. ఈ ఆదేశం ద్వారా ఖమేనీ శాంతి చర్చలకు ఒక లక్ష్మణ రేఖను గీశారని వార్తలు వస్తున్నాయి. ఇది అమెరికా, ఇజ్రాయెల్‌తో ఉద్రిక్తతలను మరింత పెంచింది. అంతేకాకుండా యుద్ధాన్ని ముగించడానికి ప్రయత్నిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను మరింత అసహనానికి గురి చేయవచ్చునని భావిస్తున్నారు. యురేనియం నిల్వలను విదేశాలకు తరలిస్తే భవిష్యత్‌లో అమెరికా, ఇజ్రాయెల్ చేసే దాడులతో పరిస్థితి మరింత దుర్భరమవుతుందని తమ దేశం భయపడుతున్నదని, అందుకే యురేనియం తొలగింపుపై అమెరికా చేస్తున్న ప్రధాన డిమాండ్‌ను తిరస్కరిస్తూ యురేనియం నిల్వలను తరలించే ప్రసక్తి లేదంటూ ఖమేనీ ప్రకటించారని ఒక ఉన్నతాధికారి తెలిపారు. చర్చలా ? యుద్ధమా? ఇరాన్‌తో సాగుతున్న యుద్ధంపై అమెరికా, ఇజ్రాయెల్ ఎటూ తేల్చుకోలేకపోతున్నాయి! ఇరాన్‌పై ఎలా ముందుకు పోదాం.. అన్నదానిపై అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ మంగళవారం ఫోన్ కాల్‌లో చర్చించుకున్నట్టు తెలిసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను మరింత అసహనానికి గురి చేయవచ్చునని భావిస్తున్నారు. యురేనియం నిల్వలను విదేశాలకు తరలిస్తే భవిష్యత్‌లో అమెరికా, ఇజ్రాయెల్ చేసే దాడులతో పరిస్థితి మరింత దుర్భరమవుతుందని తమ దేశం భయపడుతున్నదని, అందుకే యురేనియం తొలగింపుపై అమెరికా చేస్తున్న ప్రధాన డిమాండ్‌ను తిరస్కరిస్తూ యురేనియం నిల్వలను తరలించే ప్రసక్తి లేదంటూ ఖమేనీ ప్రకటించారని ఒక ఉన్నతాధికారి తెలిపారు. చర్చలా ? యుద్ధమా? ఇరాన్‌తో సాగుతున్న యుద్ధంపై అమెరికా, ఇజ్రాయెల్ ఎటూ తేల్చుకోలేకపోతున్నాయి! ఇరాన్‌పై ఎలా ముందుకు పోదాం.. అన్నదానిపై అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ మంగళవారం ఫోన్ కాల్‌లో చర్చించుకున్నట్టు తెలిసింది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను మరింత అసహనానికి గురి చేయవచ్చునని భావిస్తున్నారు. యురేనియం నిల్వలను విదేశాలకు తరలిస్తే భవిష్యత్‌లో అమెరికా, ఇజ్రాయెల్ చేసే దాడులతో పరిస్థితి మరింత దుర్భరమవుతుందని తమ దేశం భయపడుతున్నదని, అందుకే యురేనియం తొలగింపుపై అమెరికా చేస్తున్న ప్రధాన డిమాండ్‌ను తిరస్కరిస్తూ యురేనియం నిల్వలను తరలించే ప్రసక్తి లేదంటూ ఖమేనీ ప్రకటించారని ఒక



ఉన్నతాధికారి తెలిపారు. చర్చలా ? యుద్ధమా? ఇరాన్‌తో సాగుతున్న యుద్ధంపై అమెరికా, ఇజ్రాయెల్ ఎటూ తేల్చుకోలేకపోతున్నాయి! ఇరాన్‌పై ఎలా ముందుకు పోదాం.. అన్నదానిపై అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ మంగళవారం ఫోన్ కాల్‌లో చర్చించుకున్నట్టు తెలిసింది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను మరింత అసహనానికి గురి చేయవచ్చునని భావిస్తున్నారు. యురేనియం నిల్వలను విదేశాలకు తరలిస్తే భవిష్యత్‌లో అమెరికా, ఇజ్రాయెల్ చేసే దాడులతో పరిస్థితి మరింత దుర్భరమవుతుందని తమ దేశం భయపడుతున్నదని, అందుకే యురేనియం తొలగింపుపై అమెరికా చేస్తున్న ప్రధాన డిమాండ్‌ను తిరస్కరిస్తూ యురేనియం నిల్వలను తరలించే ప్రసక్తి లేదంటూ ఖమేనీ ప్రకటించారని ఒక ఉన్నతాధికారి తెలిపారు. చర్చలా ? యుద్ధమా? ఇరాన్‌తో సాగుతున్న యుద్ధంపై అమెరికా, ఇజ్రాయెల్ ఎటూ తేల్చుకోలేకపోతున్నాయి! ఇరాన్‌పై ఎలా ముందుకు పోదాం.. అన్నదానిపై అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ మంగళవారం ఫోన్ కాల్‌లో చర్చించుకున్నట్టు తెలిసింది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను మరింత అసహనానికి గురి చేయవచ్చునని భావిస్తున్నారు. యురేనియం నిల్వలను విదేశాలకు తరలిస్తే భవిష్యత్‌లో అమెరికా, ఇజ్రాయెల్ చేసే దాడులతో పరిస్థితి మరింత దుర్భరమవుతుందని తమ దేశం భయపడుతున్నదని, అందుకే యురేనియం తొలగింపుపై అమెరికా చేస్తున్న ప్రధాన డిమాండ్‌ను తిరస్కరిస్తూ యురేనియం నిల్వలను తరలించే ప్రసక్తి లేదంటూ ఖమేనీ ప్రకటించారని ఒక ఉన్నతాధికారి తెలిపారు. చర్చలా ? యుద్ధమా? ఇరాన్‌తో సాగుతున్న యుద్ధంపై అమెరికా, ఇజ్రాయెల్ ఎటూ తేల్చుకోలేకపోతున్నాయి! ఇరాన్‌పై ఎలా ముందుకు పోదాం.. అన్నదానిపై అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ మంగళవారం ఫోన్ కాల్‌లో చర్చించుకున్నట్టు తెలిసింది.ఈ సందర్భంగా అధ్యక్షుడు ట్రంప్‌తో నెతన్యాహు సంభాషణ చాలా వాడీవేడిగా సాగినట్టు అమెరికా మీడియా కథనాలు పేర్కొన్నాయి.

# బాధితుల్లో భరోసా కల్పించాలి

**- కొత్త అధికారులకు సీపీ సూచనలు**

**- ఫిర్యాదులపై పారదర్శక విచారణకు ఆదేశం**

**- ప్రజల్లో నమ్మకం పెంచాలని పిలుపు**



**వరంగల్, మే 21  మే 21  పల్లె వెలుగు**

పోలీసు స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడిలో న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించాలని వరంగల్ పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. ప్రజలకు న్యాయం అందించడంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. విధుల్లో పారదర్శకత, బాధ్యతతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు. టాస్క్ ఫోర్స్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బండారి రాజు, మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కె. స్వామి గురువారం పోలీసు కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కమిషనర్‌కు మొక్కను అందజేశారు. సమావేశంలో మాట్లాడిన పోలీసు కమిషనర్ ప్రజల సమస్యల పరిష్కారంలో సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును సున్నితంగా పరిగణించి స్పందించాలని తెలిపారు. ఫిర్యాదులపై పారదర్శకంగా విచారణ జరపాలని ఇరువురు అధికారులకు ఆదేశించారు. బాధితులకు సరైన సమయంలో స్పందించడం ద్వారా ప్రజల్లో పోలీసు శాఖపై విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం కూడా పోలీసు విధుల్లో ముఖ్య భాగమని కమిషనర్ తెలిపారు. చట్టపరమైన విధులు నిర్వహించేటప్పుడు మానవతా దృక్పథాన్ని కూడా పాటించాలని సూచించారు. పోలీసు శాఖపై ప్రజల్లో నమ్మకం పెంచేలా ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ప్రజా సేవే ప్రధాన లక్ష్యంగా విధులు నిర్వహించాలని సూచించారు.

# భారత జనగణన ప్రచార రథాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట కలెక్టరేట్ మే 21**



భారత జనగణన కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన భారత జనగణన ప్రచార రథాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనగణన దేశాభివృద్ధికి కీలకమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. ప్రజల వివరాలు సక్రమంగా నమోదు కావడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనకు ఉపయోగపడు తాయని తెలిపారు. భారత జనగణన ప్రచార రథం సూర్యాపేట జిల్లాలోని గ్రామాలు, పట్టణాల్లో పర్యటిస్తూ ప్రజలకు జనగణన ప్రాముఖ్యతపై అవగాహన కల్పించనుందని కలెక్టర్ వివరించారు. ప్రతి కుటుంబం తమ వివరాలను సిబ్బందికి నిజాయితీగా, పూర్తి స్థాయిలో అందించాలని సూచించారు. జనగణన కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజల సహకారం అత్యంత అవసరమని పేర్కొన్న ఆయన, జనగణన సిబ్బంది ఇంటింటికీ వచ్చినప్పుడు పూర్తి వివరాలు అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జనాభా, కుటుంబ సభ్యుల వివరాలు,  వంటి సమాచారం ప్రభుత్వ ప్రణాళికల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో  సిపిఓ కిషన్, దున్న శ్యాం, మధు, ఫీల్డ్ ట్రైనర్ నరసింహారావు  తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బమీద దెబ్బ

**మే 21 పల్లె వెలుగు**

ఖరీఫ్ సాగుకు సన్నద్ధమవుతున్న వేళ.. ఎరువుల కంపెనీలు అదను చూసి రైతులను దెబ్బకొట్టాయి. అమెరికా- ఇరాన్ యుద్ధం వల్ల ఉత్పత్తి ఖర్చులు పెరుగుతున్నాయంటూ దేశంలోని ఎరువుల కంపెనీలు ధరలను భారీగా పెంచేశాయి. ఈ ధరలు తక్షణం అమల్లోకొస్తాయని తెలిపాయి. అంతర్జాతీయంగా గ్యాస్, చమురు, ముడి సరుకుల ధరల పెరుగుదల, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను సాకుగా చూపి సబ్సిడీ పెంచాలని కంపెనీలు కేంద్రాన్ని కోరాయి. కానీ, సబ్సిడీ పెంపునకు అంగీకరించకుండా కంపెనీలే ధరలు పెంచుకోవడానికి మోడీ సర్కార్ అనుమతినిచ్చింది. అంతర్జాతీయంగా ఇలాంటి విపత్తులు ఎదురైనప్పుడు కేంద్రమే ఆ భారాన్ని భరించి రైతులపై పడకుండా చూడాలి. కానీ, కంపెనీలకే ఆ అధికారాన్ని అప్పగించడం ద్వారా ఈ ప్రభుత్వం రైతులపక్షం కాదు, కార్పొరేట్ పక్షమేనని మరోసారి రుజువైంది. ప్రస్తుతం కాంప్లెక్స్ ఎరువుల ధర యాభై కిలోల బస్తాపై రూ.225 నుంచి 300 వరకు, ఎంఓపీ (పొటాషియం) రేటు బస్తాకు రూ.125 పెరిగింది. ఇలాంటి ప్రభావం ఉన్నప్పుడు ఉత్పత్తి ఖర్చులు పెరిగితే కేంద్రం సబ్సిడీ ఇవ్వాలి. అంతేగాని ధరలు పెంచు కోవడానికి అనుమతి ఇవ్వడమేంటని రైతుసంఘాలు, మేధావుల ప్రశ్న. ప్రపంచ దేశాల్లో రైతు లను, వ్యవసాయాన్ని ఆదుకోవా లంటున్న ఆయా ప్రభుత్వాలు.. మన దేశంలో పాలకులు రైతు వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ వారిని సాగుకు దూరం చేస్తున్నాయి. ఇప్పటికే ధర బాగున్నా చీడపీడలతో మిరప దిగుబడులు పతనమయ్యాయి. ఎక్కువ మొత్తంలో మక్కలు దిగుబడులొచ్చినా ధర లేదు. వానాకాలంలో పత్తి, పెసర పంటలు అధిక వర్షాలతో దెబ్బతిన్నాయి. వరి పంట పరిస్థితి అప్పుడు ఇప్పుడూ అదే పరిస్థితి. ఇప్పటికే గిట్టుబాటు ధరలు లేక అప్పులపాలై ఎంతోమంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. పంటను అమ్ముకోలేకఎన్ని ఇబ్బందులు పడుతున్నారో చూస్తున్నాం. కుప్పల మీదే ప్రాణాలు విడుస్తున్నారు. ఈ సమయంలో రైతులకు భరోసా కల్పించాల్సిన కేంద్రం ఎరువుల ధరలు పెంచడానికి అనుమతినివ్వడం బాధ్యత నుంచి తప్పుకోవడమే అవుతుంది. వ్యవసాయ రంగంలో విత్తనం తర్వాత అత్యంత కీలకమైనది ఎరువు. ముఖ్యంగా యూరియా, డీఏపీ, పొటాష్, ఎన్పీకే వంటి ఎరువులు లేకుండా సాగు అసాధ్యం. కానీ ఈ ఎరువుల ధరలు ప్రతి ఏడాది పెరుగుతూనే ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి సరుకుల ధరలు పెరిగాయని, దిగుమతి ఖర్చులు అధికమ య్యాయని, ఉత్పత్తి వ్యయం పెరిగిందని కంపెనీలు చెబుతుంటాయి. పైకి కంపెనీలు చెప్పినట్టు కనిపిస్తున్నా.. ప్రభుత్వమే వారి చేత ఈ మాటలు చెప్పిస్తున్నదన్న విమర్శల్ని కొట్టిపారేయలేం. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భారాలను తమ మీద వేసుకోవడానికి సిద్ధపడటం లేదు.(గ్యాస్ ధరలు పెంచినప్పుడే ఒక్కొక్క దానిపై కేంద్రం భారాలు వేయడానికి సిద్ధమైంది. కాకపోతే రైతుల వ్యతిరేకత తమ వైపునకు రాకుండా జాగ్రత్తలు పడినట్టు అర్థమవుతోంది. యూరియా, డీఏపీలను మినహాయించి మిగతా కాంప్లెక్స్ ధరలు పెంచుకునేందుకు అంగీకారం తెలిపినా, వాటి ధరలు కూడా త్వరలో పెరగడం ఖాయం! ప్రభుత్వాలు రైతును దేశానికి అన్నదాత అని కొనియాడుతుంటాయి. ఎన్నికల సమయంలో రైతు సంక్షేమం గురించి పెద్ద పెద్ద హామీలిస్తాయి. కానీ వాస్తవ పరిస్థితుల్లో రైతుకు అత్యవసరమైన సబ్సిడీలు ఇవ్వడానికి సంకోచిస్తున్నాయి. కంపెనీల లాభాల కోసం రైతు ప్రయోజనాలను పక్కనపెడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది లక్షల కోట్ల రూపాయల సబ్సిడీ ఇస్తున్నామని చెప్తున్నా అదంతా ఒక బూటకం. సబ్సిడీ ఎక్కువగా ఎవరికి అందుతున్నదో అందరికీ తెలిసిన విషయమే. సాగు ఖర్చులు మరింత పెరిగితే రైతులు వ్యవసాయం వదిలేయడమేనా? రైతు బలహీనపడితే దేశం బలహీనపడినట్టే అనే విషయాన్ని పాలకులు ఎందుకు గుర్తించడం లేదు? వ్యవసాయరంగం ఇప్పటికే అనేక సంక్షోభాలతో కొట్టుమిట్టాడుతోంది. ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ పరిస్థితులతో కుదేలవుతున్నది. అస్థిర మార్కెట్, పంటలు సరైన దిగుబడులు రాకపోవడం, గిట్టుబాటు ధరలు లభించకపోవడం, పెరుగుతున్న సాగు వ్యయం, అప్పులభారం వంటి సమస్యలతో రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఏమి చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇలాంటి సమయంలో 'మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు' ఎరువుల ధరలు పెంచుకునేందుకు కంపెనీలకు కేంద్రం అనుమతినివ్వడం అన్యాయం. ఇది భవిష్యత్తులో వ్యవసాయరంగానికి పెద్ద ప్రమాదంగా పరిణమించనుంది. ఎందుకంటే, వ్యవసాయానికి ప్రాణాధారమైన ఎరువుల ధరలు పెంపుదల కేవలం రైతుపైనే కాదు, దేశ ఆహార భద్రతపై కూడా తీవ్రమైన ప్రభావం చూపే నిర్ణయం. ఇప్పటికైనా కంపెనీల లాభాల కంటే రైతు ప్రయోజనాలను కాపాడే విధంగా కేంద్రసర్కార్ వ్యవహరించాలి. లేదంటే రైతుక్షేత్రంలో దోషిగా నిలబడక తప్పదు.

# కనీస వేతనాల పెంపులో శాస్త్రీయత లోపించింది

**-హైదరాబాద్: మే 21 పల్లె వెలుగు**

కనీస వేతనాల పెంపులో శాస్త్రీయత లోపించిందని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని సీఐటీయు డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం పత్రిక ప్రకటన విడుదల చేసింది. 14 ఏండ్ల తర్వాత కనీస వేతనాలను సవరించడం అభినందనీయమని, ఈ పెంపుతో కోటి 11లక్షల మందికి ప్రయోజనం కలుగుతుందని తెలియజేసింది. కానీ పెంపు విషయంలో శాస్త్రీయత లోపించిందని, అశాస్త్రీయంగా వేతనాలను సవరించారని సీఐటీయు విమర్శించింది. వేతనాలను 4 క్యాటగిరీలుగా విభజించి అన్ని రంగాల్లో ఒకేరీతిలో వేతనాలు పెంచడంతో ఉద్యోగులకు ఇబ్బందులు ఎదురువుతాయని సూచించింది. అదే విధంగా కరువు భత్యం గురించి ప్రస్తావించకపోవడం కార్మికులను ఆందోళన కల్పిస్తుందని విమర్శించింది. పెరిగిన ధరలు, 1948 కనీస వేతన చట్టం, సుప్రీం తీర్పులకు అనుగుణంగా వేతనాలు పెంచలేదు, శాస్త్రీయంగా లెక్కిస్తే రూ.32000లు వస్తుంది. అయినప్పటికి కార్మిక సంఘాలు కనీస వేతనం రూ.26వేలు ఉండాలని డిమాండ్ చేసిందని పేర్కొంది. కార్మిక సంఘాల డిమాండ్లలను పరిగణనలోకి తీసుకొని పెంచిన వేతనాలను ప్రభుత్వం సవరించాలని సీఐటీయూ డిమాండ్ చేసింది.

# సంక్షోభంలోకి నెట్టి ఉచిత సలహాలా

**మే 21 పల్లె వెలుగు**



డబుల్ ఇంజిన్ సర్కార్ పాలిస్తున్న రాష్ట్రాల్లో పాలన అద్భుతం అంటూ ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్రమోదీ ఊదరగొట్టారు. కేంద్రంలో అన్ని రంగాల్లో పరుగులు పెడుతూ ఆర్థిక వ్యవస్థ స్వర్ణయుగంలో నడుస్తున్నదని, త్వరలోనే ప్రపంచ ఆర్థిక అగ్రగామి దేశంగా భారత్ ఎదుగుతుందని కొందరు మేధావులు విశ్లేషణలతో చెప్పుకొచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కార్ పాలిస్తున్న రాష్ట్రాల్లో పాలన అద్భుతం అంటూ ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్రమోదీ ఊదరగొట్టారు. కేంద్రంలో అన్ని రంగాల్లో పరుగులు పెడుతూ ఆర్థిక వ్యవస్థ స్వర్ణయుగంలో నడుస్తున్నదని, త్వరలోనే ప్రపంచ ఆర్థిక అగ్రగామి దేశంగా భారత్ ఎదుగుతుందని కొందరు మేధావులు విశ్లేషణలతో చెప్పుకొచ్చారు. ఎన్నికల మాయలో పడిన ప్రజలు ఓట్లను వేసి గెలిపిస్తే వారం తిరగకముందే.. మోదీ అసలు సంగతి బయటపెట్టారు. దేశం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నదని, ప్రజలు పొదుపు సూత్రాలు పాటిస్తూ దేశభక్తిని చాటుకోవాలంటూ సలహాలు ఇస్తున్నారు. 12 ఏండ్ల తన పాలనతో దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిన మోదీ.. సమస్యకు పరిష్కారం చెప్పకుండా, ప్రజలకు నీతి వచనాలు బోధించడం విడ్డూరం. ప్రధానిగా నరేంద్రమోదీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థపై, ప్రజల జీవన విధానంపై సరైన ప్రణాళికలు నిర్మించకపోవడంతో.. దేశం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నది. అరకొర పథకాలను కూడా సమగ్రంగా అమలు చేయకపోవడం ఇందుకు తోడయింది. నిజంగానే మోదీకి దేశభక్తి ఉంటే భారత ఆర్థిక, వ్యవసాయ, అనుబంధ రంగాలను, దేశీయ ఉత్పత్తులను, చిన్న వ్యాపారస్తులను చిన్నాభిన్నం చేసే అమెరికా ట్రేడ్‌డీల్ చేసుకునే వారే కాదు. అప్పుడేమో విదేశీ ఒప్పందంపై హడావుడి చేసి, ఇప్పుడు విదేశీ వస్తువుల పట్ల వ్యతిరేకత, స్వదేశీ వస్తువుల వాడకంపై సూక్తులు చెప్పడం ఏంటో! మోదీ తెలంగాణకు వచ్చి ఇక్కడి ప్రజలపై వరాల జల్లులు కురిపిస్తారని బీజేపీ శ్రేణులు ప్రచారం చేశాయి. కానీ దేశం ఆర్థిక సంక్షోభంతో క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నదని వాపో యి, ప్రజలకు షాక్ ఇచ్చారు. మోదీ చేసిన తొమ్మిది సూచనలపై సామాన్య ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గించాలని, ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు చేయాలని, బంగారం కొనవద్దని, విదేశీ టూర్లు, డెస్టినేషన్ వెడ్డింగ్‌లపై మోజులు వదిలిపెట్టాలని, మధ్యతరగతి వర్గాలు విదేశీ వస్తువుల పట్ల ఆసక్తిని వదులుకోవాలని, సొంత వాహనాలు వదిలి మెట్రో, బస్సుల్లో తిరగాలని, వంట నూనెలు, ఎరువుల వాడకాన్ని తగ్గించాలని, వర్క్ ఫ్రమ్ హోమ్, ఆన్‌లైన్ మీటింగ్స్‌కు ప్రాధాన్యం ఇవ్వాలనేది మోదీ సలహాలు. దేశభక్తి పేరుతో భౌతిక, అభౌతిక అంశాలను జోడించడం గాల్లో దీపం పెట్టి ఆరిపోకుండా ప్రార్థన చేయడం లాంటిదే. దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిన మోదీ పాలనలో రాజకీయ నేతలు, ధనవంతులు, బడా కార్పొరేట్ కంపెనీల యజమానులకు మోదీ సూచనలు ఎందుకు చేయడంలేదు? ప్రభుత్వ ప్రాజెక్టుల్లో అవినీతి పర్సంటేజ్‌లు తీసుకోకపోవడం, రాజకీయ నేతలు పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించి, ఎలక్ట్రిక్ వాహనాలు వాడటం, ఎన్నికల సమావేశాలు, బహిరంగ సభల పేరుతో దుబారా చేయకపోవటం, ప్రధాని, కేంద్రమంత్రులు, ముఖ్యమంత్రులు, రాష్ట్ర మంత్రులు విదేశీ పర్యటనలు నిలిపివేయడం వంటి చర్యలు ఎందుకు తీసుకోవద్దు? ప్రజల సొమ్ముతో విలాసవంతమైన సౌకర్యాలు అనుభవించకుండా వారి నెలవారి ఖర్చులను రాజకీయ నాయకులు తగ్గించుకోవాలి. పూర్తిగా వదులుకోవాలి. పాలకులు కూడా ప్రజారవాణా వ్యవస్థను వాడుకోవాలి. ఇవన్నీ ముందు రాజకీయ నాయకులు, బడా పారిశ్రామికవేత్తలు పాటించేలా మోదీ చర్యలు తీసుకోవచ్చు కదా! బంగారం కొనుగోలు చేయొద్దంటూ చెప్తున్న మోదీ.. బంగారం, వెండి దిగుమతి సుంకం, సెస్సులను ఏకంగా 6 నుంచి 15% పెంచితే బంగారాన్ని కొనకుండా ఉంటారా? ఆర్థిక శాస్త్రంలో సాధారణంగా ఏదైనా వస్తువు ధర పెరిగితే దాని డిమాండ్ తగ్గుతుంది. కానీ దానికి విరుద్ధంగా గిఫెన్ వైపరీత్యంలో విలువైన వస్తువుల ధర ఎంత పెరిగితే అంత డిమాండ్ పెరుగుతుంది. అది బంగారం, వెండి, మద్యం, పెట్రోల్, డీజిల్, ఇతర విలువైన విలాస వస్తువుల విషయంలో వాటి డిమాండ్ ఎప్పుడూ తగ్గదు. ఇది కాదనలేని అర్థశాస్త్ర సూత్రం. దీన్ని మోదీ ప్రభుత్వం గ్రహించే ప్రజల సొమ్మును ముక్కు పిండి వసూలు చేయాలని ఆ వస్తువుల ధరలు పెంచింది. ఇప్పటికే డాలర్‌తో రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో దిగజారి, 100కు చేరువలో ఉన్నది. రోజురోజుకు దిగజారిపోతున్న దేశ ఆర్థిక పరిస్థితి స్థానం పతనావస్థలో ఉండడంతో, మోదీ పెట్టుకున్న లక్ష్యమైన 500 బిలియన్ డాలర్లకు భారత ఆర్థిక వ్యవస్థ ఎప్పుడు చేరువవుతుంది మోదీ సూచించిన తొమ్మిది సూత్రాలు దేశంలో మరో విపత్కర పరిస్థితికి దారితీయవచ్చు. పెద్ద కంపెనీలు వస్తువుల కృత్రిమ కొరతను కల్పించే ప్రమాదమున్నది. ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా వస్తు సరఫరా లేకపోవడంతో ధరలు పెంచి లాభాలు పొందే అవకాశమున్నది. దాంతో ద్రవ్యోల్బణం పెరిగి దేశ ఆర్థిక వ్యవస్థకు, ప్రజల ఆదాయానికి కార్పొరేట్ కంపెనీల ఆదాయానికి మధ్య తీవ్రమైన వ్యత్యాసాన్ని సూచిస్తూ ఊహించని నష్టాన్ని కలగజేస్తుంది. ప్రజల సొమ్ముతో విలాసవంతమైన సౌకర్యాలు అనుభవించకుండా వారి నెలవారి ఖర్చులను రాజకీయ నాయకులు తగ్గించుకోవాలి. పూర్తిగా వదులుకోవాలి. పాలకులు కూడా ప్రజారవాణా వ్యవస్థను వాడుకోవాలి. ఇవన్నీ ముందు రాజకీయ నాయకులు, బడా పారిశ్రామికవేత్తలు పాటించేలా మోదీ చర్యలు తీసుకోవచ్చు కదా! బంగారం కొనుగోలు చేయొద్దంటూ చెప్తున్న మోదీ.. బంగారం, వెండి దిగుమతి సుంకం, సెస్సులను ఏకంగా 6 నుంచి 15% పెంచితే బంగారాన్ని కొనకుండా ఉంటారా? ఆర్థిక శాస్త్రంలో సాధారణంగా ఏదైనా వస్తువు ధర పెరిగితే దాని డిమాండ్ తగ్గుతుంది. కానీ దానికి విరుద్ధంగా గిఫెన్ వైపరీత్యంలో విలువైన వస్తువుల ధర ఎంత పెరిగితే అంత డిమాండ్ పెరుగుతుంది. అది బంగారం, వెండి, మద్యం, పెట్రోల్, డీజిల్, ఇతర విలువైన విలాస వస్తువుల విషయంలో వాటి డిమాండ్ ఎప్పుడూ తగ్గదు. ఇది కాదనలేని అర్థశాస్త్ర సూత్రం. దీన్ని మోదీ ప్రభుత్వం గ్రహించే ప్రజల సొమ్మును ముక్కు పిండి వసూలు చేయాలని ఆ వస్తువుల ధరలు పెంచింది. ఇప్పటికే డాలర్‌తో రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో దిగజారి, 100కు చేరువలో ఉన్నది. రోజురోజుకు దిగజారిపోతున్న దేశ ఆర్థిక పరిస్థితి స్థానం పతనావస్థలో ఉండడంతో, మోదీ పెట్టుకున్న లక్ష్యమైన 500 బిలియన్ డాలర్లకు భారత ఆర్థిక వ్యవస్థ ఎప్పుడు చేరువవుతుంది మోదీ సూచించిన తొమ్మిది సూత్రాలు దేశంలో మరో విపత్కర పరిస్థితికి దారితీయవచ్చు. పెద్ద కంపెనీలు వస్తువుల కృత్రిమ కొరతను కల్పించే ప్రమాదమున్నది. ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా వస్తు సరఫరా లేకపోవడంతో ధరలు పెంచి లాభాలు పొందే అమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధం కారణంగా అనేక దేశాలు ఆర్థిక సంక్షోభంలోకి దిగజారుతున్నాయి. ఈ పరిస్థితులు ఇంకా కొనసాగితే ప్రజల జీవన విధానాలు స్తంభించి, మరో తీవ్రమైన ఆర్థిక మాంద్యాన్ని ప్రపంచం ఎదుర్కొనక తప్పని పరిస్థితి వస్తుంది.

# చెంపలేసుకొని పంటను కొనండి

**మే 21 పల్లె వెలుగు**

తెలంగాణలో సాగు ఆగమైంది... అన్నదాత బతుకు ఛిద్రమైంది. ఆరుగాలం శ్రమించిన పంటను అమ్ముకొనేందుకు రైతులు అరిగోస పడుతున్నరు. స్వరాష్ట్రంలో తొమ్మిదిన్నరేండ్లపాటు పండుగలా సాగిన వ్యవసాయం, సమైక్య రాష్ట్రం నాటి సంక్షోభంలో నేడు చిక్కుకున్నది. తెలంగాణలో సాగు ఆగమైందిడ అన్నదాత బతుకు ఛిద్రమైంది. ఆరుగాలం శ్రమించిన పంటను అమ్ముకొనేందుకు రైతులు అరిగోస పడుతున్నరు. స్వరాష్ట్రంలో తొమ్మిదిన్నరేండ్లపాటు పండుగలా సాగిన వ్యవసాయం, సమైక్య రాష్ట్రం నాటి సంక్షోభంలో నేడు చిక్కుకున్నది. ప్రాజెక్టులను కాంగ్రెస్ సర్కార్ పడావు పెట్టింది. నీళ్లు ఇవ్వకుండా పంటలు ఎండుబెడుతున్నది. పెట్టుబడి సాయం అందక రైతులు మళ్లీ వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఆటంకాలను అధిగమించి రైతులు పండించిన పంటను కొనకుండా ప్రభుత్వం వేధిస్తున్నది. ప్రైవేటు వ్యాపారులు అడ్డికిపావుశేరు కొంటూ అన్నదాతలను నిండా ముంచుతున్నరు. కాంగ్రెస్ ఇచ్చిన బోనస్ బోగస్ అయ్యింది. ఈ నేపథ్యంలో రైతుల ధాన్యం కొనుగోలు చేయాలనే డిమాండ్‌తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. శ్రీ రేవంత్‌రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి గారికి, 'తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదిన్నరేండ్లపాటు కొండంత ధైర్యంతో బతికిన అన్నదాత ఇవాళ అత్మవిశ్వాసం కోల్పోయి రోడ్డున పడ్డాడు. ఆరు దశాబ్దాల పాటు పడ్డ కష్టాలు శాశ్వతంగా తీరిపోయాయని సంబరంగా సాగు చేసుకుంటున్న రైతు నోట్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మట్టి కొట్టింది. రైతుకు రక్షణగా కేసీఆర్ గారు అమలుచేసిన ఒక్కో పథకానికి గత రెండేన్నరేండ్లుగా పాతరేసిన మీరు మీ చేతకానితనంతో అన్నదాత వెన్నువిరిచారు. ఇవాళ మీ అరాచక పాలన ఆనవాళ్లు పరాకాష్టకు చేరాయి. అష్టకష్టాలు పడి పండించిన పంటను కొనే దిక్కులేక రెండునెలలుగా రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఆర్తనాదాలు చేస్తున్నారు. చేతకాని మీ సర్కారు నిర్వాకం వల్ల తెలంగాణ వ్యాప్తంగా ఏ మూలన చూసినా ఈ రోజు రైతులు నిత్యం ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలతో హోరెత్తిస్తున్నారు. పంట అమ్ముకుందామనే ఆశతో వచ్చిన రైతులు రోజుల తరబడి పడిగాపులు పడలేక కొనుగోలు కేంద్రాల్లోనే గుండెపగిలి కుప్పకూలుతున్నా మీ సర్కారుకు చీమకుట్టినట్టు కూడా లేదు. 70 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టడంలో మీకున్న శ్రద్ధలో ఒక్క శాతమైనా రైతులపై పెట్టి ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదు. మీ కుర్చీని కాపాడుకోవడానికి ఢిల్లీకి మూటలు మోయడం తప్ప.. రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనాలన్న సోయి మాత్రం మీలో కనిపించడం లేదు.తెలంగాణ సమాచారం. పెట్టుబడి సాయాన్ని వరుసగా నాలుగు సార్లు ఎగ్గొట్టినా, యూరియా కష్టాల పాలుజేసినా రైతులు అన్నింటినీ దిగమింగి పండించిన ఏ పంటను మీ ప్రభుత్వం కొనుగోలు చేసిన పాపాన పోలేదు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద దాదాపు పదిమంది రైతులు వడదెబ్బకుతోడు సర్కార్ చేసిన ద్రోహానికి తమ నిండు ప్రాణాలు కోల్పోయారు. అయినా కనీసం ఒక్కసారైనా మీరు ఏ ఒక్క కొనుగోలు కేంద్రం వైపు కన్నెత్తి చూసిన దాఖలా లేదు. అందుకే రైతులు మరో మార్గం కనిపించక, ఇంతకాలం కంటిపాపలా పెంచుకున్న పంటను తమ చేతులతోనే తగలబెట్టుకుంటున్నారు. ఇవాళ తెలంగాణలోని



రోడ్లపై కాలిబూడిదవుతున్న ధాన్యం కుప్పలు మీ అసమర్థతకు ప్రత్యక్ష సాక్ష్యాలు. రెండు నెలలుగా రాష్ట్రంలో నిరసనలో పాల్గొనని రైతు లేడు, రాస్తారోకో జరగని రహదారి లేదు. ఈ 30 నెలల్లోనే సమైక్యరాష్ట్రం నాటి సకల కష్టాల్లో మళ్లీ రైతులను ముంచెత్తారు. ఇన్నాళ్లు సంతోషంగా సాగిన సాగును కన్నీటి సేద్యంగా మార్చారు. కష్టాల్లో కొట్టమిట్టాడుతున్న తెలంగాణ రైతుల కన్నీళ్లతో ఖాళీగా ఉన్న రిజర్వాయర్లు నిండేలా ఉన్నాయి. పగలూ రాత్రి ప్రజాసంపదను దోచుకోవడంపై తప్ప.. పరిపాలనపై మీకు కనీస పట్టులేకపోవడం అన్నదాతకు శాపంగా మారింది.సర్కార్‌కు ప్రాధాన్యతలే కాదు, చివరికి సోయి కూడా లేదని తేలిపోయింది. కేసీఆర్ గారి హయాంలో మూడు నెల ముందు నుంచే పంటల కొనుగోలు ప్రణాళికలను పకడ్బందీగా అమలు చేసేవారు. గన్నీ బ్యాగుల నుంచి మొదలుకొని రైతుల ఖాతాల్లో పంట డబ్బులు సకాలంలో జమ అయ్యే వరకు నిరంతర సమీక్షలతో పర్యవేక్షించేవారు. కరోనా కష్టకాలంలోనూ రైతు కల్లాల వద్దకే వెళ్లి చివరి గింజ వరకూ కొని, రైతుల్లో అచంచలమైన ఆత్మవిశ్వాసాన్ని నింపారు. అలా పండుగలా సాగిన వ్యవసాయంపై మీరు పగబట్టి రైతులకు చేసిన ద్రోహం.

# ఢిల్లీ శత్రువులు -గల్లీ దోస్తులు

మే 21 పల్లె వెలుగు



దేశవ్యాప్తంగా బీజేపే, కాంగ్రెస్ పార్టీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. తెలంగాణలో మాత్రం అందుకు భిన్నమైన రాజకీయ వాతావరణం నెలకొని ఉన్నది. గత రెండున్నరేండ్లుగా వరుస రాజకీయ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రయోజనాల కోసం, న్యాయమైన వాటా కోసం ఏనాడూ ప్రధాని నరేంద్రమోదీని నిలదీసి ఉద్యమించలేదు.. అదే దారిలో తెలంగాణ బీజేపీ అగ్రనాయకత్వం కాంగ్రెస్ వాగ్దానాల వైఫల్యాలపై చెప్పుకోదగ్గ కార్యక్రమం ఒక్కటీ చేపట్టలేదు. ఇటీవల తెలంగాణలో పర్యటించిన మోదీ ఒక అధికారిక సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి కలిసి నడుద్దాం రా! అని ఆహ్వానించడం దేశవ్యాప్త సంచలనానికి కారణమైంది. బీజేపీ, కాంగ్రెస్‌లోని రేవంత్ వర్గం ఒక్కటై పోతారన్న చర్చలు, ఊహాగానాలు ఊపందుకున్నాయి. బీఆర్ఎస్ ఎంతోకాలంగా ఆరోపిస్తున్న బీజేపీ, కాంగ్రెస్ ఫెవికాల్ బంధం బండి భగీరథ్ ఉదంతంలో మరింత గట్టి పడిందన్న సంకేతాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో రాహుల్ సహా కాంగ్రెస్ సీనియర్ నేతలు ఏం చేయబోతున్నారన్నది ఉత్కంఠగా మారింది. ఒకప్పుడు బీజేపీలో నాయకత్వ స్థాయికి ఎదగాలన్నా, ఒక పదవి పొందాలన్నా ప్రవేశ ద్వారం ఒక్కటే, అది ఆర్‌ఎస్‌ఎస్ సంఘ్ పరివార్ నేపథ్యం. శ్యామప్రసాద్ ముఖర్జీ నుంచి వాజపేయి, అద్వానీ తరం వరకు ఆరు దశాబ్దాలుగా అదే పద్ధతి కొనసాగింది. 1990లో తొలిసారిగా బీజేపీ ప్రభుత్వాలు ఏర్పాటైన మధ్యప్రదేశ్, రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రులు వరుసగా సుందర్‌లాల్ పట్వా, బైరాన్ సింగ్ షెకావత్, శాంతకుమార్ కరడుగట్టిన సంఘ్ పరివార్ నేతలు. కానీ 2014లో బీజేపీలో మోదీ, షా శకం ఆరంభమయ్యాక ఆ పార్టీ తీరు మారిపోయింది. సిద్ధాంతం కంటే అధికారమే పరమావధిగా వికృత రూపం దాల్చింది. ఇతర పార్టీల నుంచి వచ్చిచేరిన వారు అనతి కాలంలోనే కేంద్ర మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా పదవులందుకునే వైకుంఠపాళీ నిచ్చెనలు అందుబాటులోకి వచ్చాయి. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హిమంతబిశ్వశర్మ (అసోం), సువేందు అధికారి (బెంగాల్), సామ్రాట్ చౌదరి (బిహార్), పెమాఖండు (అరుణాచల్‌ప్రదేశ్), బీరేన్‌సింగ్ (మణిపూర్), మాణిక్ షా (త్రిపుర) ఇతర పార్టీల నుంచి ఇలా వచ్చి అలా అందలమెక్కిన వారే. ఇక 12 ఏండ్లుగా మోదీ క్యాబినెట్‌లో కొలువు తీరిన వారి సంఖ్య ఇంకా పెద్దది. ఎంపీలు, ఎమ్మెల్యేలకైతే లెక్కే లేదు. దశాబ్దాలుగా బీజేపీతో కలిసి నడిచిన నేతలెందరో తెరమరుగయ్యారు. సుదీర్ఘకాలం మిత్రపక్షాలుగా ఉన్న అకాలీదళ్, శివసేన వంటి ప్రాంతీయ పార్టీలు బీజేపీకి దూరమయ్యాయి. మౌలికంగా సిద్ధాంతపరంగా భావ సారూప్యం లేని పార్టీలు, గతంలో తీవ్రంగా వ్యతిరేకించిన పార్టీలు దగ్గరైపోయాయి. ఇప్పుడు బీజేపీ కాషాయం, కాంగ్రెస్ వెర్షన్‌గా మారిపోయింది. అందుకనే రేవంత్‌ను మోదీ సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహార శైలి మొదటినుంచి సందేహాస్పదంగానే ఉన్నది. ఆయన కట్టర్ తెలంగాణ ఉద్యమకారుడు కాదు, కట్టర్ కాంగ్రెస్ వాదీ కాదు. రాజకీయ సిద్ధాంతాల పట్ల ఒక సుదీర్ఘనిబద్ధత లేదు. కాలం కలిసి వచ్చి ముఖ్యమంత్రి అయ్యారు. కానీ పూర్వాశ్రమ సహవాస ప్రభావాలు తొలగిపోలేదు. ఆయన మాటల్లో చేతల్లో బీజేపీ, తెలుగుదేశం పార్టీల పట్ల అపారమైన ప్రేమాభిమానాలు తరచుగా వ్యక్తమవుతూ ఉంటాయి. రేవంత్‌రెడ్డి మరో హిమంతబిశ్వశర్మ, సువేందు అధికారి కావొచ్చని అంటూ ఎంపీ ధర్మపురి అరవింద్ సున్నితంగా విమర్శించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా ఒక సందర్భంలో తెర వెనుక కుట్రలు జరుగుతున్నాయని, తోటి మంత్రులతో జాగ్రత్త సుమా అని రేవంత్‌ను మిత్ర సమ్మితంగా హెచ్చరించారు. ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీలోని లుకలుకలకు తెలంగాణ బీజేపీ నాయకుల్లో ఆందోళన ఎందుకో అర్థం కాదు. ఇటీవల పరిణామాల నేపథ్యంలో బండి సంజయ్ రాజీనామా చేయాలంటూ సమాజం అంటుంటే కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి వ్యతిరేకించడం వింతగా ఉన్నది. ఆ మధ్య మోదీతో కలిసి ఓ సమావేశంలో పాల్గొన్నప్పుడు తన పాఠశాల బీజేపీ, కళాశాల టీడీపీ, ఉద్యోగం రాహుల్ గాంధీ వద్ద అని రేవంత్‌రెడ్డి చెప్పుకొన్నారు. ఖమ్మం జిల్లా పర్యటనలో ఏర్పాటైన ఒక సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని కేసీఆర్ దెబ్బతీశారని ఆక్రోశించారు. అందుకే ఎన్టీఆర్ అభిమానులు, చంద్రబాబు పార్టీ శ్రేణులు బీఆర్ఎస్ జెండా గద్దెలను కూల్చాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌కు బద్ధశత్రువులైన పార్టీల పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రదర్శిస్తున్న సానుకూల వైఖరి కట్టర్ కాంగ్రెస్ నేతలకు మింగుడు పడడంలేదు. అలాగని అడుగు ముందుకు వేయలేని నిస్సహాయ స్థితి. కాంగ్రెస్ పార్టీ నడవడానికి భారీ స్థాయిలో ఇంధనాన్ని సమకూరుస్తున్న రేవంత్‌రెడ్డిని రాహుల్ మాత్రం కట్టడి చేయగలరా? లేకపోతే చరిత్రలో ఏ కాంగ్రెస్ ముఖ్యమంత్రి అయినా వచ్చే ఐదేండ్లు, పదేండ్లు తమపార్టీ ప్రభుత్వమే వస్తుంది అని అన్నారే తప్ప, తానే ముఖ్యమంత్రిని అని చెప్పుకోలేదు. రేవంత్‌రెడ్డి మాత్రం పార్టీ పేరు ప్రస్తావించకుండా 2034 వరకు ముఖ్యమంత్రిగా ఉంటానని చెప్పుకొన్నారు. అధిష్టానం నిర్ణయమే శిరోధార్యమన్న మాట ఆయన నోట నుంచి రాలేదు. ఆ మాటల వెనక దాగి ఉన్న గూఢార్థం బోధపడక కాంగ్రెస్ అధిష్ఠానం కలవర పడుతున్నది. రేవంత్‌రెడ్డిని స్వాగతించిన మోదీ వెనువెంటనే చంద్రబాబుతో ఏకాంతంగా గంటసేపు చర్చించడం, పవన్‌కల్యాణ్‌ను పరామర్శించడం, బీజేపీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను పక్కన పెట్టి, పొదుపు హితోపదేశాలు చేయడం, పోలీసులు తొలుత బండి భగీరథ్‌పై పోక్సో చట్టంలోని సాధారణ సెక్షన్లను నమోదు చేయటం వంటి వరుస ఘటనలు తెర వెనుక ఏదో రాజకీయం జరుగుతున్నదన్న అనుమానాలకు ఆస్కారం కలిగించాయి. తెలంగాణ బీజేపీ నేతలతో సమావేశం కాకుండా ప్రోటోకాల్ పక్కనపెట్టి అంత సమయం ఇచ్చి చంద్రబాబుతో, పవన్ కల్యాణ్‌తో ప్రత్యేకంగా హైదరాబాదులోనే ప్రధాని ఎందుకు కలిసినట్టు? మిత్రపక్షాలుగా వారు తరచుగా కలుస్తూనే ఉన్నారు కదా. చంద్రబాబు ఇంట్లో ప్రత్యేకమైన సందర్భం ఏమైనా ఉన్నదా అంటే అదీ లేదు. పవన్ కల్యాణ్ చేయించుకున్న ఆపరేషన్ చాలా చిన్నదని డాక్టర్లే అంటున్నారు. అయినా వారిద్దరి కార్యస్థానం ఆంధ్రప్రదేశ్ కదా, అమరావతి కదా. ఇక్కడే ఎందుకు బీజేపీ, టీడీపీ వైపు మోహరించిన మీడియా, సోషల్ మీడియా తెలంగాణలోనే కాదు, ఆంధ్రప్రదేశ్‌లో కూడా రేవంత్‌రెడ్డిపై ఈగ వాలనీయడం లేదు. ఇటు రేవంత్‌రెడ్డి కూడా బీజేపీ, టీడీపీకి సహకరిస్తున్నారు.

# ధాన్యలక్ష్మి చెంతనే దయనీయమా

మే 21 పల్లె వెలుగు



దూరదృష్టి ఫలితం..కాళేశ్వరం, మిషన్ కాకతీయ అందించిన జలాల కారణంగా రాష్ట్రం కోటిన్నర ఎకరాల మాగాణిగా మారింది. వరి సమృద్ధిగా పండుతున్నది. తెలంగాణ ఉద్యమం, కేసీఆర్ దూరదృష్టి ఫలితం..కాళేశ్వరం, మిషన్ కాకతీయ అందించిన జలాల కారణంగా రాష్ట్రం కోటిన్నర ఎకరాల మాగాణిగా మారింది. వరి సమృద్ధిగా పండుతున్నది. భారత ఆహార సంస్థ గోదాముల్లో నిల్వ ఉండేది అత్యధికంగా తెలంగాణ ధాన్యం, బియ్యమే. మరి రైతుల ముఖాల్లో సంతోషం కనిపించడం లేదేం? కారణం..వారు ఎదుర్కొంటున్న సమస్య ఏమిటో కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించకపోవటం, ఆ దిశగా కనీస ఆలోచన చేయకపోవటం. రైతులు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్య మార్కెటింగ్. దానిని ఎలా ఎదుర్కోవాలి? వారి చేతిలో నాలుగు పైసలు ఉండేలా ఏమి చేయాలి అనేదానిపై ప్రభుత్వం వద్ద ఇప్పటికీ సరైన ప్రణాళిక లేదు. వరి ఉత్పత్తికి సంబంధించి తెలంగాణకు రెండు ప్రత్యేకతలు ఉన్నాయి. సగటు దిగుబడి అధికంగా ఉండటం ఒక ప్రత్యేకత అయితే, మేలు రకమైన సన్నధాన్యాన్ని పండించటం మరో ప్రత్యేకత. ఈ అవకాశాలను ఉపయోగించుకోవటానికి ప్రస్తుత పాలకుల వద్ద నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోవటమే రైతుల పాలిట శాపంలా మారింది. రాష్ట్రంలో చాలాచోట్ల ఈ వేసంగిలో వరితో పాటు, మక్కలు కూడా గణనీయంగా పండాయి. ఎక్కడ ఎండబెట్టాలో, ఎక్కడ నిల్వ చేయాలో రైతులకు తెలియటం లేదు. వీటికి తోడు ప్రకృతి వైపరీత్యాలు. మే నెల అంటేనే తెలంగాణకు గుండె దడ. వడగండ్ల వానలు ఎప్పుడు కురుస్తాయో తెలియదు. మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలకు వడ్లు తీసుకెళ్లి అమ్ముకోవటం పెద్ద యాతన. వడదెబ్బకు గురై యార్డుల్లోనే రైతులు మరణించిన సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తగినన్ని గోనె సంచులు, లారీలు లేకపోవటం, హమాలీల కొరత, మద్దతు ధర లభించకపోవటం, సకాలంలో రైతుల ఖాతాల్లో సొమ్ము జమ కాకపోవటం వంటి సమస్యలు ఈ ఏడాదీ తప్పలేదు. హమాలీల కొరత ఏర్పడితే కేసీఆర్ హయాంలో బిహార్ నుంచి కూలీలను తెప్పించారు. పశ్చిమబెంగాల్ జూట్‌మిల్లుల నుంచి గోనె సంచులు వచ్చాయి. ఇప్పుడు అ లాంటి పరిస్థితి ఏదీ? మేలు రకానికి చెందిన సన్నబియ్యాన్ని అంతర్జాతీయ మార్కెట్లో విక్రయించటం, విదేశాలకు ఎగుమతి చేయటం వంటి ప్రయత్నాలు కేసీఆర్ హయాంలో ప్రారంభం కాగా, అవన్నీ ఇపుడు నిలిచిపోయాయి. తెలంగాణ బ్రాండ్‌తో నాణ్యమైన బియ్యం విదేశాలకు ఎగుమతి అయితే రైతులకు మంచి ఆదాయం వచ్చే అవకాశం ఉన్నా ప్రస్తుత పాలకులు ఆ మార్గాన్ని ఎంచుకోవటం లేదు. ఎంతోమంది రేషన్ బియ్యాన్ని పాలిష్ చేసి, అక్రమంగా విదేశాలకు తరలిస్తుండగా, నాణ్యమైన సన్నబియ్యా న్ని దర్జాగా ఎగుమతి చేయటానికి ఉన్న అడ్డంకులు ఏమిటో అర్థం కావు. రేషన్‌షాపుల్లో తెల్లకార్డులు లేని వారికి కూడా తెలంగాణ బ్రాండ్ పేరుతో సన్నబియ్యం విక్రయిస్తామని గొప్పలు చెప్పినా కార్యరూపం దాల్చలేదు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగానికి సంబంధించిన కొన్ని అధ్యయనాలు, గణాంకాలను ప్రస్తావించుకోవాల్సిన అవసరం ఉన్నది. 2023–24లో తెలంగాణలో 168.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరిగింది. దేశ ఉత్పత్తిలో ఇది 12.50 శాతం కావటం విశేషం. వరి ఉత్పత్తిలో దేశంలోనే నెంబర్‌వన్ స్థానానికి చేరింది. 2019–20 ఆర్థిక సంవత్సరం, 2020–21 ఆర్థిక సంవత్సరాలను పోల్చినప్పుడు వరి సాగు విస్తీర్ణం ఏకంగా 29.9’% మేర పెరిగింది. రబీలో వరి సాగు అధికం కావటమే ఇందుకు కారణం. ఈ పుణ్యం కాళేశ్వరం ప్రాజెక్టుదేనని అధ్యయనాల్లో తేలింది. రైతుల శ్రమ కూడా తక్కువేమీ కాదు. రైతుల సగటు సాంకేతిక సామర్థ్యం (మీన్ టెక్నికల్ ఎఫీషియన్సీ) 0.860 అని లెక్కించారు. దేశంలోనే ఇది అత్యధికం. ప్రణాళిక, ప్రోత్సాహం ఉండాలే గానీ మయన్మార్ నుంచి మినుములు, గాంబియా నుంచి కందులు దిగుమతి చేసుకోవాల్సిన అవసరమే ఉండదు. వాటన్నింటినీ తెలంగాణలో పుష్కలంగా పండించవచ్చు. వ్యవసాయం, విద్యుత్తు, నీటిపారుదల, రెవెన్యూ, బ్యాంకింగ్, పౌరసరఫరా శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలి. ఈ గొలుసుకట్టులో ఎక్కడ లోపం ఉన్నా రైతులకు కష్టమే. కొనుగోలు కేంద్రాల వద్ద కన్నీరు పెట్టుకోవాల్సిన దుస్థితి రైతులది. కొన్నిచోట్ల మహిళలు కూడా సాహసించి పంటలు పండిస్తున్నారు. ధాన్యం లోడింగ్ దగ్గర నుంచి ప్రతీది వారికి సమస్యే. దేనినీ సొంతంగా చేసుకోలేరు. అలాంటప్పుడు లోడింగ్, అన్‌లోడింగ్‌లకే రోజుల సమయం పడుతున్నది. అందుకే వ్యవసాయం అంటేనే విరక్తి చెందుతున్నారు. పంట చేతికి అందటానికి నాలుగైదు నెలల సమయం ఎలా పడుతుందో, రవాణా, గోనెసంచులు, గోదాముల వంటి ఏర్పాట్లు చేసుకోవటానికి కూడా అంతే సమయం పడుతుంది. వ్యవసాయ శాఖ అటువైపు ఏర్పాట్లు చేసుకుంటే, పౌరసరఫరాల శాఖ ఇటువైపు ప్రయత్నాలు ప్రారంభించాలి. అలా చేయకపోవడం వల్లనేడ‘పంట విపరీతంగా పండింది, అందువల్లే గోనెసంచులు ఏర్పాటు చేయలేకపోయాం’, ‘లారీలు దొరకకపోతే ట్రాక్టర్లు ఉపయోగించాలని ఆదేశాలు ఇచ్చాం’, ‘వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా టార్పాలిన్లు ఇస్తాం’, ‘తాలు పేరుతో క్వింటాకు 6 కిలోలు కట్ చేస్తే మిల్లర్లపై కేసులు పెడతాం’ అనే ప్రకటనలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు తర్వాత వస్తున్నాయి. రైతుబీమా, రైతుబంధు వంటి పథకాలతో దేశానికే దిశానిర్దేశం చేసిన రాష్ట్రం మార్కెటింగ్‌లోనూ మార్గదర్శకంగా నిలవాలి. ఇన్ని సమస్యలు చుట్టుముట్టినప్పుడు వాటిని పట్టించుకోకుండా రైతు వారోత్సవాల పేరుతో ప్రభుత్వం హడావుడి చేయడం ఎవరికోసమన్నదే జవాబు లేని ప్రశ్న.

# వీధి కుక్కలపై సంచలన తీర్పు

మే 21 పల్లె వెలుగు



కొన్ని కొన్ని ఘటనలు సుదూర పర్యవసానాలకు దారితీసే నిర్ణయాలకు కారణమవుతాయి. నిరుడు దేశ రాజధాని ఢిల్లీలో వీధికుక్కల దాడికి గురై ఓ చిన్నారి చనిపోయిన ఘటన అలాంటిదే. కొన్ని కొన్ని ఘటనలు సుదూర పర్యవసానాలకు దారితీసే నిర్ణయాలకు కారణమవుతాయి. నిరుడు దేశ రాజధాని ఢిల్లీలో వీధికుక్కల దాడికి గురై ఓ చిన్నారి చనిపోయిన ఘటన అలాంటిదే. ఆ విషాద ఘటనపై టైమ్స్ ఆఫ్ ఇండియా ‘సిటీ హౌండెడ్ బై స్ట్రేస్, కిడ్స్ పే ప్రైస్’ (నగరంలో వీధికుక్కల స్వైరవిహారం, మూల్యం చెల్లిస్తున్న చిన్నారులు) అనే శీర్షికతో ప్రచురించిన ఓ కథనం ఎంతోమందిని కదిలించింది. అందులో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు కూడా ఉన్నారు. 2025 జూలై 28న ప్రచురితమైన ఆ కథనంతో చలించిన జస్టిస్ పార్థీవాలా, జస్టిస్ మహదేవన్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం వీధిశునకాల సమస్య పరిష్కారానికి సుమోటోగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది. ఈ చొరవ సుదీర్ఘకాలంగా దేశం ఎదుర్కొంటున్న వీధి శునకాల సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనే దిశగా అడుగులు వేయటం గమనార్హం. మంగళవారం నాటి సంచలన తీర్పుతో ఈ ప్రయాస ఓ కొలిక్కి వచ్చిందని చెప్పవచ్చు. వీధికుక్కలను స్టెరిలైజ్ చేసి, షెల్టర్లకు తరలించాలనే విషయమై ఎలాంటి రాజీ కుదరదని స్పష్టం చేసిన ధర్మాసనం ఇదివరకటి తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన అపీళ్లన్నింటినీ కొట్టివేసింది. సర్వోన్నత న్యాయస్థానం తుదితీర్పులో పలు అంశాలపై స్పష్టతనిచ్చింది. 2001లో ప్రవేశపెట్టిన నియంత్రణ చట్టాన్ని ఏండ్ల తరబడి అరకొరగా అమలు చేయటం వల్ల వీధికుక్కల సమ స్య పరాకాష్ఠకు చేరుకున్నదని, ఇందుకు మౌలిక వసతులు కల్పించి, యంత్రాంగాన్ని పటిష్టపరచకపోవడమే కారణమని మండిపడింది. దీనికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలదే బాధ్యత అని ఎత్తిచూపింది. రాజ్యాంగం 21వ అధికరణంలో పొందుపర్చిన జీవించే హక్కులో బహిరంగ ప్రదేశాల్లో కుక్కల భయం లేకుండా సంచరించడమూ మూడు అంశాలకు సంబంధించి విస్తృతంగా వివరణలు ఇచ్చింది.

# చట్టం ఎవరికీ చుట్టం కాకూడదు

మే 21 పల్లె వెలుగు



సమాజ వైఖరి– రేపటి తరాన్ని చూస్తే చాలా భయం వేస్తున్నది. ఒక వెఅపు పుడుతున్నది... రోజు రోజుకూ ఎంత అనాగరికులమైపోతున్నామో కదా! అని సిగ్గేస్తున్నది. ఆటవిక సమాజంలో బతకడానికి అసహ్యమేస్తున్నది. దినదినగండం నూరేండ్ల ఆయుష్షు వలె ఉన్నది. సమాజ వైఖరి– రేపటి తరాన్ని చూస్తే చాలా భయం వేస్తున్నది. ఒక వెఅపు పుడుతున్నదిడ రోజు రోజుకూ ఎంత అనాగరికులమైపోతున్నామో కదా! అని సిగ్గేస్తున్నది. ఆటవిక సమాజంలో బతకడానికి అసహ్యమేస్తున్నది. దినదినగండం నూరేండ్ల ఆయుష్షు వలె ఉన్నది. అధికారంలో ఉన్నవారికి ఇలా అనిపించడంలేదంటే ఏమనుకోవాలి? అత్యాచారాలకు పాల్పడుతున్న ప్రముఖుల వంశోద్ధారకులకు నైతిక విలువలు అవసరంలేదా? లేక ప్రముఖుల పిల్లలు కాబట్టి ఏం చేసినా చెల్లుతుందనే నిర్లక్ష్యమా? ఇలాంటి ఘటనలు వెరసి సమాజానికి ఏం చెప్తున్నట్టు? వీరి వల్ల జీవితాలు నాశనమైన అనామకులైన ఆడపిల్లలకు ఎలాంటి న్యాయం చేకూర్చవచ్చు? ఇలాంటివి పునరావృతం కాకుండా ఏం చేయాలి? దోషులకు శిక్షలు పడకుండా అడ్డుకుంటున్న బడాబాబులది ఇష్టారాజ్యమైనప్పుడు బాధితులకు న్యాయం ఎలా జరుగుతుందని ప్రజల్లో ప్రశ్నలు మెదులుతున్నాయి. నేటి సమాజంలో ‘ప్రముఖుల పిల్లలం’ అనే ముసుగులో కొంతమంది చేస్తున్న అరాచకాలు విస్మయం కలిగిస్తున్నాయి. ఉన్నత కుటుంబాల్లో పుట్టి, సమాజానికి ఆదర్శంగా నిలువాల్సిన వారే అమానవీయ ఘటనలకు పాల్పడటం వెనుక బలమైన కారణాలు, భయంకరమైన పరిణామాలు కనబడుతున్నాయి. అరాచకానికి మూలండ నిర్లక్ష్యమా? అహమా? ఈ వికృత పోకడలకు ప్రధాన కారణం.. ‘మా నాన్నకు అధికారం ఉన్నది, మా వెనుక బలగం ఉన్నది, మేము ఏం చేసినా చెల్లుతుంది’ అనే అహంకారం వారిలో నైతిక విలువలను పతనం చేస్తున్నది. విలువలలేమి తనంతో సంపదను, అధికారాన్ని ఇచ్చిన తల్లిదండ్రులు బాధ్యతను, క్రమశిక్షణను నేర్పడంలో విఫలమవుతున్నారు. ముఖ్యంగా అధికారాన్ని ఉపయోగించి, శిక్షను రద్దు చేసుకోవచ్చనే ధీమా, పోలీసులకు పట్టుబడినా వెంటనే బయటకు రావొచ్చనే ధైర్యం.. అధికారంలో ఉండి వ్యవస్థను శాసించగలమనే నమ్మకం.. వారిని నేరాల వైపు పురికొల్పుతున్నది. బరితెగించిన బడాబాబుల పిల్లల చేతిలో అభాగ్యులైన ఆడపిల్లల జీవితాలు ఛిద్రమైనప్పుడు, న్యాయం అనేది ఒక అందని ద్రాక్షలా మారుతున్నది. నిందితులు అధికార పార్టీకి చెందినవారో, బడాబాబుల పిల్లలో అయినప్పుడు సాక్ష్యాల తారుమారు, పోలీసుల మీద ఒత్తిడి.. వ్యవస్థాగత అడ్డంకులు సర్వసాధారణం. న్యాయం జరగాలంటే బాధితులకు ఉచిత న్యాయసహాయం, సామాజిక మద్దతు, సాక్షుల రక్షణ అత్యవసరం. నిందితుల స్థాయిని చూడకుండా చట్టం తన పని తాను చేసుకుపోయే వాతావరణం, బాధితులకు భరోసా కల్పించాలి. కానీ ఒక ఘటన జరిగి మరిచిపోకముందే మరిన్ని ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ఇలాంటి అకృత్యాలు ఆగాలంటే కఠినమైన చట్టాలు ఉంటే మాత్రమే సరిపోదు, వాటిని సక్రమంగా అమలు చేయటం ముఖ్యం. ఏండ్ల తరబడి విచారణ జరిగితే నేరస్థులకు భయం ఉండదు. ‘ ప్రముఖుడి కొడుకు’గా పరిగణించకూడదు.

# జనసేన ఫిర్యాదు -ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై కేసు నమోదు

**మే 21 పల్లె వెలుగు**



ప్రొఫెసర్ నాగేశ్వర్ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఇంద్రపాలెం పీఎస్‌లో జనసేన కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు ప్రొఫెసర్ నాగేశ్వర్‌తోపాటు సదరు టీవీ ఛానెల్ పై కేసు నమోదు చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ పై కాకినాడ జిల్లా ఇంద్రపాలెం పీఎస్‌లో కేసు నమోదైంది. ఓ టీవీ ఛానల్ డిబేట్ షోలో పాల్గొన్న నాగేశ్వర్ జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్‌తో చంద్రబాబు టెంపరరీ ఫ్రెండ్, జగన్ లాంగ్ టర్మ్ ఫ్రెండ్ అంటూ అమిత్ షా అన్నాడని కామెంట్ చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఇంద్రపాలెం పీఎస్‌లో జనసేన కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు ప్రొఫెసర్ నాగేశ్వర్‌తోపాటు సదరు టీవీ ఛానెల్ పై కేసు నమోదు చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ ఇంతకీ ఏమన్నారంటే..? 'వైఎస్ జగన్‌ను అరెస్ట్ చేయాలని తమ వాళ్ల దగ్గర నుంచి ఒత్తిడి వస్తుందని పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్ అమిత్ షాతో చెప్పారు. దీనికి అమిత్ షా స్పందిస్తూ.. రాజకీయాల్లో ఇన్‌స్టాంట్ ఫ్రెండ్ ఉంటాడు.. లాంగ్ టర్మ్ ఫ్రెండ్ ఉంటాడు. చంద్రబాబు ఇన్‌స్టాంట్ ఫ్రెండ్.. జగన్ లాంగ్ టర్మ్ ఫ్రెండ్. చంద్రబాబు నాయుడికి ఆయన పట్ల శత్రుత్వం ఉండొచ్చు. కానీ మనకు ఎందుకు ఉండాలి.. మీకు కూడా మంచి చెబుతున్నాను. మీకు ఆ అవసరం ఏంటీ..? లాంగ్ టర్మ్ ఫ్రెండ్ మనకు ఉపయోగపడతాడు.. మనకు 25 మంది ఎంపీలు సహకరిస్తున్నారు కదా.. మీకు కూడాఆ వైఖరి మార్చుకోండి' అని సలహా ఇచ్చారు అని అన్నారు.

# గుడివాడ ఆలయంలో కోటి రూపాయల కిరీటం మాయం

## -రంగంలోకి దిగిన దేవాదాయ శాఖ

**మే 21 పల్లె వెలుగు**



కృష్ణా జిల్లా గుడివాడలోని ప్రసిద్ధ శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో కోటి రూపాయల విలువైన బంగారు కిరీటం మాయమైంది. ఈ వ్యవహారం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. కిరీటాన్ని అక్రమంగా తాకట్టు పెట్టినట్లు తెలుస్తోంది. ఈ అక్రమ తాకట్టు ఉదంతంపై దేవదాయ శాఖ ఉన్నతస్థాయి విచారణ చేపట్టింది. ఘటనపై సమాచారం అందుకున్న దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ లలిత హుటాహుటిన ఆలయానికి చేరుకుని, అర్చకుల నుంచి వివరాలు సేకరించారు. కృష్ణా జిల్లా గుడివాడలోని ప్రసిద్ధ శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో కోటి రూపాయల విలువైన బంగారు కిరీటం మాయమైంది. ఈ వ్యవహారం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. కిరీటాన్ని అక్రమంగా తాకట్టు పెట్టినట్లు తెలుస్తోంది. ఈ అక్రమ తాకట్టు ఉదంతంపై దేవదాయ శాఖ ఉన్నతస్థాయి విచారణ చేపట్టింది. ఘటనపై సమాచారం అందుకున్న దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ లలిత హుటాహుటిన ఆలయానికి చేరుకుని, అర్చకుల నుంచి వివరాలు సేకరించారు. దేవస్థానం నిర్వహణ ట్రస్ట్ కార్యాలయం తాళాలు తెరిపించి రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. అయితే ముందస్తు సమాచారం ఇచ్చినప్పటికీ ట్రస్ట్ బోర్డులోని 31 మంది సభ్యుల్లో ఒక్కరు కూడా అందుబాటులోకి రాకపోవడం, ఫోన్లలో దాటవేత సమాధానాలు చెప్పడంపై లలిత తీవ్ర విస్మయంతో పాటు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ దర్యాప్తులో భాగంగా కిరీటాన్ని విరాళంగా ఇచ్చిన దాత కుటుంబసభ్యులను లలిత స్వయంగా కలిసి పూర్తి వివరాలు సేకరించారు. ప్రస్తుతం ఈ ఆలయ కమిటీ దేవదాయ శాఖ అధికార పరిధిలో లేకపోవడంవల్ల నేరుగా తక్షణ చర్యలు తీసుకోలేకపోతున్నామని చెప్పారు. రికార్డులన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తదుపరి అడుగు వేస్తామని లలిత స్పష్టంచేశారు. మధ్యాహ్నం లోపు ఉన్నతాధికారులకు ప్రాథమిక నివేదిక సమర్పించాల్సి ఉండటంతో లలిత ఆలయంలోనే ఉండి విచారణను ముమ్మరం చేశారు. మరోవైపు దేవుడి కిరీటాన్ని తాకట్టు పెట్టుకున్న సదరు బంగారు కొట్టు వ్యాపారి ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, తన ఖాతాకు తాకట్టు పెట్టిన డబ్బులు తిరిగి జమచేస్తేనే ఊరికి వస్తానని అతను ట్రస్ట్ బోర్డుకు సమాచారం పంపినట్లు తెలుస్తోంది.

# ఏపీలో పెట్రోల్,డీజిల్‌పై 31 శాతం అధిక వ్యాట్ వసూలు సిగ్గుచేటు : వైఎస్ షర్మిల

**అమరావతి : మే 21 పల్లె వెలుగు**




దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్ ,డీజిల్ పై వసూలు చేస్తున్న 31 శాతం అధిక వ్యాట్‌ను వెంటనే తగ్గించాలని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్ ,డీజిల్ పై వసూలు చేస్తున్న 31 శాతం అధిక వ్యాట్ ను వెంటనే తగ్గించాలని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. అత్యధిక ఇంధనం ధరలు ఏపీలో ఉన్నాయని ట్విటర్ వేదికలో ఆరోపించారు. ఏపీ రోల్ మోడల్ అంటే వ్యాట్ పేరుతో జనాలను బాదడమా అంటూ ప్రశ్నించారు. లీటర్ ధర మీద అదనంగా రూ.4 గుంజడంపై నియంత్రణ ఎందుకు లేదని అన్నారు. పొదుపు చర్యలు ప్రజలకేనా.. పన్నులు తగ్గించడంలో ప్రభుత్వానికి బాధ్యత లేదా అని నిలదీశారు. అభివృద్ధిలో చివరిస్థానం, ఇంధనం ధరల్లో మొదటి స్థానం ఉన్నందుకు సిగ్గుపడాలని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 97.77 పైసలుండగా, అమరావతిలో లీటర్ పెట్రోల్ ధర 113. 62 పైసలుందని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో లీటర్ డీజిల్ ధర రూ . 93.75 పైసలుండగా ఎన్డీయేలో పెద్దన్న పాత్ర పోషించే రాష్ట్రం ఏపీలో డీజిల్ ధర రూ 101.24 పైసలుండడం దారుణమని అన్నారు. పక్కరాష్ట్రం తమిళనాడుతో పోల్చినా రూ. 10 రూపాయలు అదనంగా ఏపీలో చమురు ధరలున్నాయని విమర్శించారు. కర్ణాటకతో రూ . 7, తెలంగాణ, కేరళతో చూసినా రూ. 4 రూపాయలు ధరాభారం అధికంగా ఉందని ఆరోపించారు. అధిక వ్యాట్ , అడిషనల్ వ్యాట్ పేరుతో ఏటా ప్రజలపై పడుతున్న 10 వేల కోట్లు అదనపు భారం పడుతుందని పేర్కొన్నారు. ఆదాయం పెంపు మార్గాలని 2014 నుంచి టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు ముక్కుపిండి వసూలు చేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు పడే భారాన్ని మోదీ మెడలు వంచి తీసుకు రావాలని సీఎం చంద్రబాబుకు సూచించారు.

# దేశంలో కాక్రోచ్ ప్రకంపనలు

**హైదరాబాద్, మే 21 (స్పెషల్ టాస్క్ బ్యూరో,**




నిరుద్యోగులను బొద్దింకలతో పోల్చుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ చేసిన వ్యాఖ్యల కారణంగా పుట్టుకొచ్చిన వ్యంగ్య రాజకీయ పార్టీ 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) దేశంలో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. 5 రోజుల్లో ఇన్‌స్టాగ్రామ్‌లో 1.6 కోట్ల మంది ఫాలోవర్లు(జాతీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ ఖాతాల్ని దాటేసి ఎంతో ముందుకు లీగల్ డిమాండ్ పేరిట సీజేపీ ఎక్స్ ఖాతా నిలిపివేత. 'కాక్రోచ్ ఈజ్ బ్యాక్' పేరిట వెంటనే కొత్త ఖాతా షురూ.. సీజేపీపై హక్కులను కోరుతూ 3 ట్రేడ్‌మార్క్ దరఖాస్తులు. నిరుద్యోగులను బొద్దింకలతో పోల్చుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ చేసిన వ్యాఖ్యల కారణంగా పుట్టుకొచ్చిన వ్యంగ్య రాజకీయ పార్టీ 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) దేశంలో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. గత శనివారం ప్రారంభమైన ఈ పార్టీ పేజీలను సోషల్ మీడియాలో ఫాలో అయ్యే నెటిజన్ల సంఖ్య అంతకంతకూ పెరిగిపోతున్నది. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రస్తుతం ఈ పార్టీని 1.6 కోట్ల మంది ఫాలో అవుతున్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది కార్యకర్తలు ఉన్నట్టు చెప్పుకొనే జాతీయ పార్టీలకు కూడా ఇన్‌స్టాగ్రామ్‌లో ఇంతమంది ఫాలోవర్లు లేకపోవడం గమనార్హం. 141 ఏండ్ల కిందట ఏర్పడిన కాంగ్రెస్ పార్టీకి ఇన్‌స్టాలో 1.33 కోట్ల మంది ఫాలోవర్లు ఉండగా, 46 ఏండ్ల కిందట ఏర్పడిన బీజేపీకి 88 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. అయితే, ప్రారంభించిన ఐదు రోజుల్లోనే సీజేపీ ఇన్‌స్టా పేజీకి 1.6 కోట్ల మంది ఫాలోవర్లు రావడం గమనార్హం. కాక్రోచ్ ఈజ్ బ్యాక్. సోషల్‌మీడియాలో సంచలనాలను సృష్టిస్తున్న సీజేపీ ఎక్స్ ఖాతాను భారత్‌లో నిలిపేశారు. చట్టపరమైన డిమాండ్ పేరిట ఖాతాను నిలిపివేశారంటూ సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే, సీజేపీ ఎక్స్ ఖాతా నిలిపేసిన గంటల వ్యవధిలోనే ఆ డిజిటల్ అవుట్‌ఫిట్ నుంచి కొత్త ఖాతా క్రియేట్ అయ్యింది. 'కాక్రోచ్ ఈజ్ బ్యాక్' పేరిట ప్రారంభమైన ఈ ఖాతాను నిమిషాల వ్యవధిలో వేలాది మంది ఫాలో కావడం గమనార్హం. 'నిన్న మా ఎక్స్ ఖాతాను హ్యాక్ చేసే ప్రయత్నాలు జరిగాయి. ఇప్పుడు ఖాతాను నిలిపేశారు. ఇలాంటిది ఏదో ఒకటి జరుగుతుందని మేము ముందే ఊహించాం. అందుకే, 'కాక్రోచ్ ఈజ్ బ్యాక్' అనే ఖాతాతో మా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాం. ప్రస్తుత పరిణామాలను న్యాయపరంగా పరిష్కరించుకొంటాం' అని అభిజీత్ వెల్లడించారు. ట్రేడ్ మార్క్ దరఖాస్తులు.. సీజేపీ పేరుపై హక్కులను కోరుతూ మూడు వేర్వేరు ట్రేడ్‌మార్క్ దరఖాస్తులు దాఖలయ్యాయి. అయితే, చట్టపరమైన డిమాండ్ పేరిట ఖాతాను నిలిపివేశారంటూ సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే, సీజేపీ ఎక్స్ ఖాతా నిలిపేసిన గంటల వ్యవధిలోనే ఆ డిజిటల్ అవుట్‌ఫిట్ నుంచి కొత్త ఖాతా క్రియేట్ అయ్యింది. 'కాక్రోచ్ ఈజ్ బ్యాక్' పేరిట ప్రారంభమైన ఈ ఖాతాను నిమిషాల వ్యవధిలో వేలాది మంది ఫాలో కావడం గమనార్హం. 'నిన్న మా ఎక్స్ ఖాతాను హ్యాక్ చేసే ప్రయత్నాలు జరిగాయి. ఇప్పుడు ఖాతాను నిలిపేశారు. ఇలాంటిది ఏదో ఒకటి జరుగుతుందని మేము ముందే ఊహించాం. అందుకే, 'కాక్రోచ్ ఈజ్ బ్యాక్' అనే ఖాతాతో మా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాం. ప్రస్తుత పరిణామాలను న్యాయపరంగా పరిష్కరించుకొంటాం' అని అభిజీత్ వెల్లడించారు. ట్రేడ్ మార్క్ దరఖాస్తులు.. సీజేపీ పేరుపై హక్కులను కోరుతూ చట్టపరమైన డిమాండ్ పేరిట ఖాతాను నిలిపివేశారంటూ సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే, సీజేపీ ఎక్స్ ఖాతా నిలిపేసిన గంటల వ్యవధిలోనే ఆ డిజిటల్ అవుట్‌ఫిట్ నుంచి కొత్త ఖాతా క్రియేట్ అయ్యింది. 'కాక్రోచ్ ఈజ్ బ్యాక్' పేరిట ప్రారంభమైన ఈ ఖాతాను నిమిషాల వ్యవధిలో వేలాది మంది ఫాలో కావడం గమనార్హం. 'నిన్న మా ఎక్స్ ఖాతాను హ్యాక్ చేసే ప్రయత్నాలు జరిగాయి. ఇప్పుడు ఖాతాను నిలిపేశారు. ఇలాంటిది ఏదో ఒకటి జరుగుతుందని మేము ముందే ఊహించాం. అందుకే, 'కాక్రోచ్ ఈజ్ బ్యాక్' అనే ఖాతాతో మా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాం. ప్రస్తుత పరిణామాలను న్యాయపరంగా పరిష్కరించుకొంటాం' అని అభిజీత్ వెల్లడించారు. భారత్‌లో నిలిపేశారు. చట్టపరమైన డిమాండ్ పేరిట ఖాతాను నిలిపివేశారంటూ సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే, సీజేపీ ఎక్స్ ఖాతా నిలిపేసిన గంటల వ్యవధిలోనే ఆ డిజిటల్ ట్రేడ్ మార్క్ దరఖాస్తులు.. సీజేపీ పేరుపై హక్కులను కోరుతూ సీజేపీని స్థాపించిన అభిజీత్ కాకుండా వేర్వేరు వ్యక్తులు ఈ దరఖాస్తులను దాఖలు చేయడం గమనార్హం. ఇలాంటిది ఏదో ఒకటి కొనసాగిస్తున్నాం. ప్రస్తుత పరిణామాలను న్యాయపరంగా పరిష్కరించుకొంటాం' అని అభిజీత్ వెల్లడించారు. ట్రేడ్ మార్క్ దరఖాస్తులు.. సీజేపీ పేరుపై హక్కులను కోరుతూ చట్టపరమైన డిమాండ్ పేరిట ఖాతాను నిలిపివేశారంటూ సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే, సీజేపీ ఎక్స్ ఖాతా నిలిపేసిన గంటల అజీమ్ అడంభాయ్ జామ్, అఖండ్ స్వరూప్ అనే వ్యక్తులతో పాటు కాక్రోచ్ జనతా పార్టీ అనే సమాచారం.

# కుబేరుడైనా, కూలీ అయినా -భార్యా పిల్లలకు భరణం చెల్లించాల్సిందే

**మే 21 పల్లె వెలుగు**




ఢిల్లీ హైకోర్టు తీర్పు క్రమబద్ధమైన ఆదాయ వనరు లేదన్న సాకుతో భార్య, పిల్లలకు భరణం చెల్లించే బాధ్యత నుంచి భర్త తప్పించుకోలేడని ఢిల్లీ హైకోర్టు తీర్పు చెప్పింది. కుబేరుడైనా, కూలీ అయినా.. భార్యా పిల్లలకు భరణం చెల్లించాల్సిందే.. ఢిల్లీ హైకోర్టు తీర్పు న్యూఢిల్లీ: క్రమబద్ధమైన ఆదాయ వనరు లేదన్న సాకుతో భార్య, పిల్లలకు భరణం చెల్లించే బాధ్యత నుంచి భర్త తప్పించుకోలేడని ఢిల్లీ హైకోర్టు తీర్పు చెప్పింది. తన భార్య, ఇద్దరు కుమార్తెలకు నెలకు రూ.11వేల చొప్పున భరణం చెల్లించాలంటూ ఫ్యామిలీ భారత్‌లో నిలిపేశారు. చట్టపరమైన డిమాండ్ పేరిట ఖాతాను నిలిపివేశారంటూ సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే, సీజేపీ ఎక్స్ ఖాతా నిలిపేసిన గంటల వ్యవధిలోనే ఆ డిజిటల్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఒక భర్త దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ సౌరభ్ బెనర్జీ కొట్టివేశారు. తాను కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగం చేస్తున్నందున స్థిరమైన ఆదాయం లేదని, టీబీ, హృద్రోగ వ్యాధులతో బాధపడుతున్నానని, వృద్ధురాలైన తల్లిని చూసుకోవాలని, నెలవారీ రుణ బకాయిలు చెల్లించాల్సి ఉందని పిటిషనర్ పేర్కొన్నారు. కామర్స్ గ్రాడ్యుయేట్ అయిన తన భార్యకు ఉద్యోగం చేయగల సామర్థ్యం ఉందని, తనను తాను పోషించుకోగలదని ఆయన తెలిపాడు. అయితే కుబేరుడైనా, రోజువారీ కూలీ అయినా భర్తకు తన భార్య పిల్లలకు భరణం ఇచ్చ బాధ్యత ఉంటుందని కోర్ట్ తీర్పు చెప్పింది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Palleveluguews9@gmail.com